మంగళవారం
13 అక్టోబర్ 2026

ఎడిటర్:
నాగళ్ల చంద్రశేఖర్

సంపుటి : 9
సంచిక : 215
పేజీలు : 6
వెల : 3/-

Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar



ముగిసిన జంతర్ మంతర్ శకం

- చారిత్రక పోరాటాలకు సజీవ సాక్ష్యం
- 1993 జైల్ భరో కార్యక్రమం నుంచి 2026 నీట్ పేపర్ లీకేజీ వివాదాల వరకు ఎన్నో కీలక ప్రజా ఉద్యమాలకు జంతర్ మంతర్ వేదికైంది
- ఇప్పుడు కేంద్ర హోంశాఖ ఆదేశాలతో ప్రస్థానం ముగిసిపోయింది.


బీజేపీ వ్యతిరేకుల ఓట్లను తొలగించే కుట్రలు

- ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు!
- కేంద్రంలోని మోదీ సర్కార్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- ఓటు హక్కుల పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టీకరణ
- యువత, నిరుద్యోగులు, పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని వ్యాఖ్య



న్యూఢిల్లీ

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఆదాయపు పన్ను శాఖ (ఐటీ)లను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని (ఈసీ) కూడా అదే తరహాలో వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డం పెట్టుకుని భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఉన్న ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, దానిని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి పోరాటం - మిగతా 3లో




ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

- కేంద్రం కీలక నిర్ణయం..
- ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు!
- కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్ బదిలీ..
- కేరళ గవర్నర్‌గా ఓం ప్రకాశ్ మాథూర్
- కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, సిక్కింలకూ కొత్త నియామకాలు

న్యూఢిల్లీ

దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు సంబంధించి గవర్నర్ల నియామకాలు, బదిలీలపై రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పుల్లో భాగంగా ఇప్పటికే గవర్నర్లుగా పనిచేస్తున్న కొందరికి ఇతర రాష్ట్రాల బాధ్యతలు అప్పగించగా, - మిగతా 3లో



బంగాళాఖాతంలో అల్పపీడనం

- దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన
- దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం
- రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం
- అక్టోబర్ 14 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, తమిళనాడులో భారీ వర్షాలు
- రాయలసీమ, కేరళ, కర్ణాటకలోనూ విస్తారంగా వానలు కురిసే సూచన
- ఈశాన్య రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు

భారత్‌లోకి చొరబడేందుకు యత్నం

- మందుపాతర పేలి లష్కరే కీలక కమాండర్ సహా నలుగురు ఉగ్రవాదులు మృతి!
- కృష్ణ ఘాటిలో మందుపాతరల పేలుడులో నలుగురు ఉగ్రవాదులు మృతి
- మృతుల్లో లష్కరే తోయిబా కమాండర్ మహమ్మద్ ఫైజాన్ ఉన్నట్లు సమాచారం
- పూంఛ్ జిల్లాలో ఎల్ఓసీ వెంబడి భద్రత కట్టుదిట్టం
- సత్వాల్-నాకి ప్రాంతంలోనూ పేలుడు కలకలం



రాజ్యాంగ సంస్థలను దూషించడం దారుణం

- కాంగ్రెస్ ఓ దిశానిర్దేశం లేని పార్టీ
- సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు నిరసన చేపట్టడంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందన
- రాజ్యాంగ సంస్థలను బహిరంగంగా దూషించడం సరికాదు
- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంది



పట్టభద్రుల ఓటు నమోదు కోసం

ఓటరుకార్డు తప్పనిసరి కాదు

- సీఈఓ సుదర్శన్‌రెడ్డి తెలిపారు
- ఓటరు కార్డు లేదన్న కారణంతో గ్రాడ్యుయేట్లు సమర్పించిన ఫారం-18ను రిజెక్ట్ చేయకూడదు
- ఈ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హత పొందాలంటే, పట్టభద్రులు తమ డిగ్రీని పూర్తి చేసి ఈ ఏడాది నవంబర్ 1 నాటికి మూడేళ్లు పూర్తయి ఉండాలి
- దీంతో పాటు ముందుగా పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది
- ఈ ప్రక్రియలో భాగంగా వారి వివరాలతో 'ఫారం-18'ను నింపాల్సి ఉంటుంది





కోర్టు పరిశీలనలో ఉన్న అంశాలపై సమావేశం నిర్వహించడం న్యాయ నైతికతకు విరుద్ధం

- కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ లేఖ
- 'సుప్రీంకోర్టుకు ఆ విషయంలో ఎలాంటి అధికారాల్లేవ్'
- "న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడం అనుచితం
- అలాగే, ఆయా అంశాలపై కోర్టులో భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పిటిషన్ దాఖలు చేయాలి

భద్రతకు పెద్దపీట

- ప్రజారవాణా వ్యవస్థలకు అనుసంధానంగా పీఆర్‌టీఎస్!
- ఐటీ కారిడార్‌లో మూడు మార్గాలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రాథమిక సమ్మతి
- హైటెక్‌సిటీ- రాయదుర్గం, కొండాపూర్-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, రాయదుర్గం-కూకట్‌పల్లి కారిడార్లపై ముందడుగు।
- నాలుగో మార్గాన్ని మెరుగుపరిచి తీసుకురావాలని అధికారులకు సూచన
- కిలోమీటరుకు రూ.120-180 కోట్ల అంచనా వ్యయం
- భద్రతకే అత్యధిక ప్రాధాన్యం



హైదరాబాద్

నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రయాణికులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక రవాణా వ్యవస్థపై దృష్టి సారించింది. మెట్రోరైలు, ఎంఎంటీఎస్, ఆర్టీసీ వంటి ఇప్పటికే ఉన్న ప్రజారవాణా వ్యవస్థలకు అనుసంధానంగా పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్‌టీఎస్)ను అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అధికారులు ప్రతిపాదించిన నాలుగు కారిడార్లలో మూడింటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాథమికంగా సమ్మతి తెలిపినట్లు సమాచారం. మరో కారిడార్ ప్రతిపాదనను మరింత మెరుగుపరిచి సమగ్ర నివేదికతో రావాలని అధికారులకు సూచించారు. పీఆర్‌టీఎస్ ఏర్పాటుకు సంబంధించి నాలుగు మార్గాల్లో సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసే బాధ్యతలను ప్రభుత్వం ఇటీవల - మిగతా 3లో

ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్

- వైద్య సేవల్లో పారదర్శకత పెంచేందుకు కేంద్రం కీలక నిర్ణయం
- ఆసుపత్రుల్లో చికిత్స చార్జీలను స్పష్టంగా ప్రదర్శించాలని రాష్ట్రాలకు ఆదేశం
- రోగులు ముందే ఖర్చుపై అంచనా వేసుకునేందుకు ఈ నిర్ణయం దోహదం
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఈ నిబంధనలు అమలు చేయాలని సూచన
- విదేశీ రోగులకు అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రదర్శించాలని విజ్ఞప్తి



కుషాయిగూడ, చర్లపల్లి యూజీడీ సమస్యల పరిష్కారానికి చర్యలు..

దసరా తర్వాత ఆమోదించిన పనులు ప్రారంభిస్తాం: హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ ఈడీ ఎస్. పంకజ

(కాప్రా,12 అక్టోబర్ శుభ తెలంగాణ ప్రతినిధి /నాగళ్ళ ప్రవీణ్ కుమార్)

కాప్రా సర్కిల్, చర్లపల్లి సెక్షన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న తాగునీరు, మురుగునీటి సమస్యలను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కోరారు. ఈ మేరకు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. పంకజ, సీజీఎం సంతోష్‌లను మాజీ కార్పొరేటర్లు స్వర్ణరాజ్, పావని రెడ్డిలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఈడీ, ఆమోదం పొందిన పనులను దసరా తర్వాత ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆమోదం పొందిన పనుల్లో భాగంగా చక్రిపురంలో ఐరన్ షాప్ ఎదురుగా 200 ఎంఎం ఎస్‌డబ్ల్యూజీ లైన్ స్థానంలో 300 ఎంఎం లైన్ ఏర్పాటు, కుషాయిగూడలో వాసవి శివనగర్, పద్మశాలి టౌన్‌షిప్ సమీపంలో 100 ఎంఎం డీఐ నీటి



పైప్‌లైన్, వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో తాగునీటి సరఫరా మెరుగుదలకు 200 ఎంఎం డీఐ పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే చర్లపల్లి రోడ్ నంబర్లు 5, 6లో దెబ్బతిన్న 200 ఎంఎం ఎస్‌డబ్ల్యూజీ లైన్ మార్పు, మీనాక్షి నగర్‌లో సాయి సింధు స్కూల్ సమీపంలో 300 ఎంఎం మురుగునీటి పైప్‌లైన్ ఏర్పాటు, కుషాయిగూడలో రిషిక హాస్టల్ లేన్‌లో దెబ్బతిన్న 200 ఎంఎం ఎస్‌డబ్ల్యూజీ లైన్ స్థానంలో 250 ఎంఎం లైన్ ఏర్పాటు చేయనున్నారు. శుభోదయ నగర్, కృష్ణారెడ్డి నగర్, మీనాక్షి నగర్, సాయికృష్ణ ఎన్‌క్లేవ్‌తో పాటు కుషాయిగూడ, చర్లపల్లి డివిజన్లలోని పలు కాలనీల్లో యూజీడీ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి స్పందించి పనులకు ఆమోదం తెలిపిన ఈడీ ఎస్. పంకజకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి...

మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్‌ను కోరిన కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి...

(ఉప్పల్, 12 అక్టోబర్ శుభ తెలంగాణ ప్రతినిధి /నాగళ్ళ ప్రవీణ్ కుమార్)

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. సోమవారం మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డిని కలిసి నియోజకవర్గంలోని రహదారులు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై చర్చించారు. చాలా కాలంగా రహదారులు నిర్మించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. వంపుగూడ



డివిజన్‌లో సాయిరాంనగర్, గోపాల్‌రెడ్డి నగర్, శాలివాహన నగర్, వంపుగూడ, మైత్రి కాలనీల్లో; కాప్రా డివిజన్‌లో నిర్మల్ నగర్, సిద్ధి కాలనీ, సాయిపురి కాలనీ, గాంధీనగర్, వినాయక్ నగర్ ఫేజ్--1, ఫేజ్--2, వెంకటాద్రి కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కోరారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లో జీఆర్ రెడ్డి నగర్, మహేశ్ నగర్ బైలేన్లు, భవానీ నగర్ కమ్యూనిటీ హాల్ పరిసరాల్లో, బీరప్పగడ్డ డివిజన్‌లో సీతారామ కాలనీ, బీరప్పగడ్డ, రాఘవేంద్ర కాలనీ, హైకోర్టు కాలనీల్లో, హబ్సిగూడ డివిజన్‌లో కాకతీయ నగర్, జేఎస్ఎం కాలనీ ఈస్ట్ జంక్షన్ రోడ్డులో సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, స్వర్ణరాజ్ శివమణి, పావని రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కంది శ్రవణ్‌రెడ్డి, శ్రీహరి, టిల్లు యాదవ్, విఠల్ నాయక్, నాగరాజు, బాబురావు, నాగశేషు, మల్లారెడ్డి, కిషోర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడలో రూ.3.94 కోట్లతో అభివృద్ధి పనులు..

పలు కాలనీల్లో పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

(కుషాయిగూడ, 12 అక్టోబర్ శుభ తెలంగాణ ప్రతినిధి /నాగళ్ళ ప్రవీణ్ కుమార్) ఉప్పల్ నియోజకవర్గంలోని కుషాయిగూడ డివిజన్‌లో రూ.3.94 కోట్ల ప్రతిపాదిత నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. రోడ్లు, డ్రైనేజీ, ఆర్‌సీసీ పైప్‌లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.



వైష్ణవి ఎనక్లేవ్, ఆదర్శ్ నగర్, చక్రిపురం, లక్ష్మీనరసింహా కాలనీ, కుషాయిగూడ గ్రామం, భారత్ నగర్, ధోబీఘాట్, హనుమాన్ నగర్, శివ సాయి నగర్, మారుతి నగర్, నాగార్జున నగర్, సోనియా గాంధీ నగర్, శ్రీనివాస్ ఎనక్లేవ్, ఇందిరా నగర్ కాలనీల్లో ఈ పనులు చేపట్టనున్నారు. అభివృద్ధి పనులతో స్థానికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

కోర్టు పరిశీలనలో ఉన్న అంశాలపై సమావేశం నిర్వహించడం న్యాయ నైతికతకు విరుద్ధం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఈసీ విషయంలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను కున్న సమస్యలపై విచారణ ఇప్పటికే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఒక విషయంపై పిటిషన్ పరిశీలనలో ఉన్నప్పుడు దాని గురించి ఇతరులతో చర్చించడం రాజ్యాంగం ప్రకారం అధికార విభజన సూత్రానికి, న్యాయపరమైన ఔచిత్యానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. సీఈసీ జ్ఞానేశ్, ఈసీ, పలువురు విద్యార్థుల అక్రమ అరెస్టులు, మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు వంటి అంశాలపై వినతిపత్రం సమర్పించేందుకు ఖర్గే, రాహుల్ గాంధీ కోరిన సమావేశ అభ్యర్థనను తిరస్కరిస్తూ సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి నుంచి తనకు వచ్చిన అభ్యర్థనపై వీరిద్దరికి మెయిల్‌లో లేఖ పంపారు.

'సుప్రీంకోర్టుకు ఆ విషయంలో ఎలాంటి అధికారాల్లేవ్'

"న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడం అనుచితం. అలాగే, ఆయా అంశాలపై కోర్టులో భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పిటిషన్ దాఖలు చేయాలి. ముందుగా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఖర్గే, రాహుల్ పేర్కొన్న అంశాలు ఇప్పటికే భారత సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నాయి. కాబట్టి కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేయడం అనేది భారత రాజ్యాంగంలోని ప్రాథమిక స్వరూప సిద్ధాంతంలో అంతర్భాగమైన 'అధికార విభజన' సూత్రానికి పూర్తిగా విరుద్ధం అవుతుంది. అలాగే ఇది నైతిక విలువలు,



న్యాయపరమైన ఔచిత్యానికి కూడా విరుద్ధం. అంతేకాకుండా ఇండియా కూటమి నేతలు తమ లేఖలో ప్రస్తావించిన అంశాలను పరిష్కరించడానికి భారత రాజ్యాంగం ప్రకారం సుప్రీం కోర్టుకు ఎటువంటి పాలనాపరమైన అధికారాలు లేవు. అయితే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఉన్న అధికార పరిధిని వినియోగించుకుంటూ భారత పౌరులపై ప్రభావం చూపే విషయాల్లోని ప్రధానాంశాలను పరిశీలించాల్సిన బాధ్యత మాపై ఉంది" అని ఖర్గే, రాహుల్‌కు పంపిన లేఖలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి సుప్రీంకోర్టు కట్టుబడి ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. చట్టపరమైన విధానాల ద్వారా ఎప్పుడైనా సరే ప్రాథమిక హక్కుల అమలును కోరే హక్కు విపక్ష నేతలకు ఉందన్నారు. ఇదే తరహా అంశాలకు సంబంధించిన కొన్ని పిటిషన్ల విచారణ మంగళవారం జరగాల్సి ఉందని తెలిపారు. సుప్రీంకోర్టులో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల మధ్య స్వయంగా (భౌతికంగా) హాజరై సీఈసీ, ఈసీకి వ్యతిరేకంగా పిటిషన్‌ను దాఖలు చేయవచ్చని, లేదంటే 'ఈ- ఫైలింగ్' విధానం ద్వారా ఏ సమయంలోని పిల్ దాఖలు చేయవచ్చని చెప్పారు. అటువంటి పిటిషన్‌ను చట్టప్రకారం సాధ్యమైనంత త్వరగా విచారిస్తామని తాను హామీ ఇస్తున్నానని లేఖలో స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, భారత ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించేందుకు అక్టోబర్ 12న సాయంత్రం 4- 5 గంటల మధ్య సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇండీ కూటమి నేతలు నిర్ణయించారు. ఈ క్రమంలో ఖర్గే, రాహుల్ సీజేఐకి అక్టోబర్ 10న లేఖ రాశారు. అయితే ఈ నిర్ణయాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ తిరస్కరించారు. అందుకు గల కారణాలను వివరిస్తూ ఖర్గే, రాహుల్‌కు లెటర్ పంపారు.

మోదీ సర్కార్‌పై రాహుల్ ఫైర్

కాగా, సోమవారం కాంగ్రెస్ హెడ్ క్వార్టర్స్ వేదికగా మోదీ సర్కార్‌పై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని మోదీ కాపాడుతున్నారని దుయ్యబట్టారు. నిరసనల వేళ దిల్లీని ఎందుకు జైలుగా మార్చారని ఎండగట్టారు. దేశ ప్రజలు, ప్రతిపక్షాలన్నీ ఒకవైపు ఉంటే మోదీ, అమిత్ షా, అజిత్ ధోబాల్, జ్ఞానేశ్ కుమార్ మరోవైపు ఉన్నారని ఆరోపించారు. వారు ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్నారని మండిపడ్డారు. ఇది మోదీ- రాహుల్ మధ్య జరిగే యుద్ధం కాదని, దేశ యువత భవిష్యత్తు, రాజ్యాంగాన్ని రక్షించడం కోసం జరుగుతున్న పోరాటమని చెప్పారు.

భారత్‌లోకి చొరబడేందుకు యత్నం

జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) దాటి భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన నలుగురు ఉగ్రవాదులు మందుపాతరల పేలుడులో మరణించారు. వీరిలో లష్కరే తోయిబా కీలక కమాండర్ మహమ్మద్ ఫైజాన్ కూడా ఉన్నట్లు సమాచారం. కృష్ణ ఘాటి సెక్టార్‌లోని నాంగి టెక్రి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన మందుపాతరలు పేలడంతో నలుగురూ అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. మిగిలిన ముగ్గురిని వకాస్, ఇస్తియాక్, ఆసిమ్‌గా గుర్తించారు. ఎల్ఓసీ వెంబడి భద్రతా బలగాలు ఇప్పటికే నిఘాను కట్టుదిట్టం చేశాయి. ఈ ఘటనతో అప్రమత్తమైన సిబ్బంది సరిహద్దు ప్రాంతంలో తనిఖీలు, పర్యవేక్షణను మరింత పెంచారు. కృష్ణ ఘాటి సెక్టార్‌లోని సత్వాల్-నాకి ప్రాంతంలో సోమవారం జీరో లైన్ సమీపంలో పేలుడు జరిగినట్లు అంతకుముందు సమాచారం అందింది. పాకిస్థాన్ వైపు ఎల్ఓసీ వెంబడి కదులుతున్న ఓ బృందం సమీపంలో అనుమానిత ఐఈడీ పేలినట్లు అధికారులు తెలిపారు. ఆ బృందంలో చొరబాటుకు ప్రయత్నిస్తున్న ఉగ్రవాదులు ఉన్నారా? లేక గస్తీ నిర్వహిస్తున్న పాకిస్థాన్ భద్రతా సిబ్బందా? అన్నది తొలుత స్పష్టంకాలేదు.



పేలుడుకు దారితీసిన పరిస్థితులపైనా అధికారులు ఆరా తీశారు. మరోవైపు, మెంధర్ సెక్టార్‌లోని బసోని ప్రాంతంలో సరిహద్దు కంచె సమీపంలో రెండు పాత మందుపాతరలను సైన్యం గుర్తించింది. రహదారి మార్గం నిర్మాణ పనుల సమయంలో సోమవారం ఉదయం 8.25 గంటలకు ఒకటి, మధ్యాహ్నం 12.10 గంటలకు మరొకటి బయటపడ్డాయి. సైనిక నిపుణులు నియంత్రిత పేలుళ్లతో వాటిని నిర్వీర్యం చేశారు. గత వారంలోనూ ఈ ప్రాంతంలో దాదాపు 12 మందుపాతరలను గుర్తించి నిర్వీర్యం చేసినట్లు సమాచారం. ఎల్ఓసీ ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకునేందుకు మందుపాతరలను ఏర్పాటు చేస్తుంటారు. అయితే భారీ వర్షాల కారణంగా అవి బయటపడి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో వాటిని గుర్తించడం, భద్రతను నిరంతరం పర్యవేక్షించడం సైన్యానికి సవాలుగా మారుతోంది.

జనరల్ న్యూస్

రాజ్యాంగ సంస్థలను దూషించడం దారుణం

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ఇండ కూటమి నేతలు చేపట్టిన నిరసనపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, అయితే రాజ్యాంగ సంస్థలను బహిరంగంగా దూషించడం మాత్రం ఖండించదగిన విషయమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ దిశానిర్దేశం లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆ పార్టీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలంటే బాధ్యతాయుతంగా వ్యవహరించే నాయకత్వం అవసరమని అన్నారు. సోమవారం ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో కిరణ్ రిజిజు పోస్టు చేశారు. నిరసన తెలిపే హక్కును ఎవరూ ప్రశ్నించలేరని, కానీ రాజ్యాంగ సంస్థలను దూషించడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన పనితీరును మెరుగుపరుచుకోవాలంటే ఏడాదిలో 200 రోజులు సెలవులు తీసుకోకుండా, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడు ఉండాలని వ్యాఖ్యానించారు. ఆ కామెంట్స్? లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించినవిగా భావిస్తున్నారు. రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారంటూ బీజేపీ గతంలో పలుమార్లు విమర్శలు చేసిన నేపథ్యంలో రిజిజు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఇండీ కూటమి నేతల ర్యాలీ

మరోవైపు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీలు ఆందోళన కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో ఇండీ కూటమి నేతలు సోమవారం సుప్రీంకోర్టు వైపు ర్యాలీ చేపట్టారు. ఎన్నికల సంఘం తీరును ప్రశ్నిస్తూ, ఓటు చోరీ ఆరోపణలపై న్యాయపోరాటం చేయాలనే ఉద్దేశంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా ఇతర ఇండీ కూటమి నాయకులు కూడా ర్యాలీలో పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి సంఘం (ూxూూ) అధ్యక్షురాలు నేహా బోరా సైతం రాహుల్, ప్రియాంకలతో కలిసి నడిచారు. ఆ ర్యాలీకి 'ప్రజాస్వామ్యం కోసం మార్చ్' అని పేరు పెట్టారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించకూడదని విపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు.

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు

ఇక జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిటిషన్ దాఖలు చేసింది. రాహుల్ గాంధీ ర్యాలీలోనే ఆగిపోవడంతో న్యాయస్థానానికి రాలేకపోయారు. దీంతో ఆయన తరఫున న్యాయబృందమే పిటిషన్ దాఖలు చేసింది. అంతకుముందు, ఓట్ల చోరీ అంశాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌వద్ద లేవనెత్తాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి విజ్ఞాపన పత్రం సమర్పించేందుకు తమకు సమయం ఇవ్వాలని సీజేఐని అభ్యర్థించింది. అయితే, ఇందుకు సీజేఐ తిరస్కరించారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న అంశాన్ని విపక్షాలతో చర్చిస్తే అది చట్టవిరుద్ధమే అవుతుందని జస్టిస్ సూర్యకాంత్ విపక్షాలకు లేఖ రాశారు.


దిల్లీ వీధుల్లో భారీగా పోలీసు బందోబస్తు

ఇండీ కూటమి నేతల ర్యాలీ నేపథ్యంలో దిల్లీలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ర్యాలీ మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. రాజకీయ కార్యకర్తలు, పౌర హక్కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ మాట్లాడుతూ, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు దిల్లీకి వచ్చారని తెలిపారు. ఎస్?ఐఆర్? ప్రక్రియను, ఓటు చోరీ ఆరోపణలను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. హరియాణా, అసోం, బిహార్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలు, ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు పంజాబ్‌లోనూ అదే విధంగా జరిగే అవకాశం ఉందని తమ పార్టీ ఆందోళన చెందుతోందని అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించకుండా చూడాలనే ఉద్దేశంతోనే ప్రజలు వీధుల్లోకి వచ్చారని వివరించారు.

ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్..

దేశవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్లు తమ వద్ద అందించే వైద్య సేవలకు వసూలు చేసే చార్జీలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. వైద్య సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు కేంద్రం సోమవారం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. ఆసుపత్రులలో చార్జీల ప్రదర్శనకు సంబంధించిన నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో సమీక్షించాలని, రోగులకు, వారి సహాయకులకు చార్జీల వివరాలు సులభంగా కనిపించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె తన లేఖలో కోరారు. చికిత్స ఖర్చులను పారదర్శకంగా ప్రదర్శించడం వల్ల రోగులు, వారి కుటుంబసభ్యులు వైద్యానికి అయ్యే వ్యయంపై ఒక అంచనాకు రాగలరని, తద్వారా ఆర్థికంగా ముందే ప్రణాళిక వేసుకోవడానికి వీలవుతుందని మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది. ఇది బిల్లింగ్ విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించి, వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని పేర్కొంది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్-2010, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (సెంట్రల్ గవర్నమెంట్) రూల్స్-2012 ప్రకారం, ఈ చట్టం వర్తించే రాష్ట్రాల్లోని వైద్య సంస్థలు అందించే అన్ని సేవలు, సౌకర్యాల చార్జీలను తప్పనిసరిగా ప్రదర్శించాలి. ఈ వివరాలను ఇంగ్లీషుతో పాటు స్థానిక భాషలో కూడా అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఆరోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, ఈ నిబంధనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి గుర్తు చేశారు. కేంద్ర చట్టం వర్తించని రాష్ట్రాలు కూడా తమ సొంత నిబంధనల ప్రకారం చార్జీల ప్రదర్శనను తప్పనిసరి చేయాలని సూచించారు. ఇదే సమయంలో భారత్‌లో చికిత్స కోసం వచ్చే విదేశీ రోగుల విషయంలోనూ పారదర్శకత పాటించాలని కేంద్రం కోరింది. మెడికల్ లేదా ఆయుష్ వీసాలపై వచ్చే వారికి అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రముఖంగా ప్రదర్శించేలా ఆసుపత్రులను ప్రోత్సహించాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. దీనివల్ల విదేశీ రోగులు సరైన నిర్ణయం తీసుకోవడానికి, ధరల విషయంలో ఫిర్యాదులు తగ్గించడానికి వీలవుతుందని, వైద్య రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

బంగాళాఖాతంలో అల్పపీడనం



దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవస్థ దక్షిణ బంగాళాఖాతం మీదుగా తమిళనాడు, శ్రీలంక తీరం వైపు కదులుతున్నందున దక్షిణ భారతదేశ వ్యాప్తంగా వర్షాలు ఊపందుకోనున్నాయి. దీని ప్రభావంతో ముఖ్యంగా అక్టోబర్ 14 నుంచి కోస్తాంధ్ర, తమిళనాడు తీర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 15న కూడా తీరం వెంబడి వర్షాలు కొనసాగుతాయని తెలుస్తోంది. అక్టోబర్ 16 నుంచి 19 మధ్య ఈ వర్షాలు క్రమంగా లోతట్టు ప్రాంతాలకు విస్తరించనున్నాయి. తమిళనాడులోని అంతర్గత ప్రాంతాలు, కేరళ, రాయలసీమ, దక్షిణ కర్ణాటక, కర్ణాటక తీర ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయి. కొన్ని చోట్ల పిడుగులు, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. తక్కువ సమయంలో తీవ్రమైన వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో అక్కడక్కడా ఆకస్మిక వరదలు సంభవించే అవకాశాన్ని కొట్టిపారేయలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ఉపసంహరణ చివరి దశలో ఉన్నందున, బంగాళాఖాతంలో ఏర్పడుతున్న ఈ వాతావరణ వ్యవస్థ ఈశాన్య రుతుపవనాల ఆగమనానికి దోహదపడొచ్చని భావిస్తున్నారు. అక్టోబర్ 15 నుంచి 20 మధ్య కాలంలో ఈశాన్య రుతుపవనాలు దక్షిణ భారతదేశంలోకి ప్రవేశించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ అల్పపీడనం తుపానుగా మారే అవకాశం లేనప్పటికీ, గణనీయమైన వర్షపాతాన్ని ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి

బీజేపీ వ్యతిరేకుల ఓట్లను తొలగించే కుట్రలు

-మొదటిపేజీ తరువాయి

కొనసాగిస్తాయని స్పష్టం చేశారు.

ఈడీ, సీబీఐ తర్వాత ఈసీనా?

కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి.. రాజ్యాంగబద్ధ సంస్థల పనితీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులపై దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారంటూ కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు గతంలో ఆరోపించాయని గుర్తుచేస్తూ, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన సంస్థ అని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం నిలబెట్టాల్సిన బాధ్యత దానిపై ఉందని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణతో పాటు అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు అందేలా చూడటం కూడా ముఖ్యమని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాల సవరణ పేరుతో అర్హులైన వారి పేర్లు తొలగించబడితే అది వారి ప్రజాస్వామ్య హక్కుపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఎన్నికల సంఘాన్ని కేంద్రం ఉద్దేశపూర్వకంగా దుర్వినియోగం చేస్తోందన్నది రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణ మాత్రమే; దీనిపై సంబంధిత సంస్థల అధికారిక వివరణలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు

ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఉండేలా చూడటం, అనర్హమైన నమోదులను గుర్తించడం ఎన్నికల ప్రక్రియలో కీలకమైన అంశాలు. అయితే, ఈ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారన్నది కాంగ్రెస్ ప్రధాన అభ్యంతరంగా ఉంది. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాటైన ఎన్నికల వ్యవస్థను ఇప్పుడు బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించేందుకు వినియోగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో చేపడుతున్న చర్యల వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరగాలని, ఏ ఒక్క అర్హుడి పేరు కూడా అన్యాయంగా తొలగిపోకూడదని ఆయన డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పుల విషయంలో స్పష్టమైన విధానాలు ఉండాలని, అభ్యంతరాలు వ్యక్తం చేసే ఓటర్లకు తమ హక్కులను కాపాడుకునే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ కోరుతోంది. మరోవైపు, ఎన్నికల సంఘం దృష్టిలో ఓటర్ల జాబితాల సవరణ అనేది ఎన్నికల ప్రక్రియలో భాగమైన పరిపాలనా చర్య. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ అమలులో పారదర్శకత, అర్హులైన ఓటర్ల హక్కుల పరిరక్షణ ప్రధాన చర్చనీయాంశాలుగా మారాయి.

యువత, నిరుద్యోగులు, పేదలే లక్ష్యమంటూ ఆరోపణ

బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితాల్లో మార్పులు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా యువత, నిరుద్యోగులు, పేదల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రాజకీయంగా అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నవారికి ఓటు హక్కు లేకుండా చేసే పరిస్థితులు ఏర్పడితే ప్రజాస్వామ్య వ్యవస్థకు నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. ఓటు అనేది పౌరుడికి రాజ్యాంగం కల్పించిన కీలకమైన ప్రజాస్వామ్య హక్కు. ఆ హక్కును వినియోగించుకునే విషయంలో పౌరుల మధ్య రాజకీయ, ఆర్థిక, సామాజిక భేదాలు ఉండకూడదని కాంగ్రెస్ వాదిస్తోంది. ఎస్ఐఆర్ అమలులో అర్హులైన పేదలు, వలస కార్మికులు, యువ ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఆరోపణలపై సమగ్ర పరిశీలన, అధికారిక గణాంకాలు, ఓటర్లకు అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు కీలకమవుతాయి.

జ్ఞానేశ్ కుమార్ నిర్ణయాలపై ప్రశ్నలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పనితీరును రేవంత్ రెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. ఎన్నికల సంఘంలో మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కొన్ని అంశాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ఎన్నికల సంఘం నిర్ణయాలు తీసుకునే విధానం, కమిషనర్ల మధ్య సమన్వయం, నిర్ణయాల పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని వ్యాఖ్యానించారు. జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆయనను పదవి నుంచి తొలగించేందుకు ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల సంఘం వంటి స్వతంత్ర సంస్థల పనితీరుపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే వాటి నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయనే అంశం, ఏదైనా నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా జరిగిందనే ఆరోపణలు వేర్వేరు విషయాలు. వాటిపై తుది నిర్ధారణకు సంబంధిత అధికారిక రికార్డులు, ఎన్నికల సంఘం వివరణలు, అవసరమైతే న్యాయపరమైన పరిశీలన కీలకం.

మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజిస్తున్నారని విమర్శ

బీజేపీ రాజకీయ విధానాలపై కూడా రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మతం, ప్రాంతం, సామాజిక వర్గాల ఆధారంగా ప్రజలను విభజించే రాజకీయాలకు కేంద్రంలోని అధికార పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. సమాజంలో ధనవంతులు, అధికార పార్టీకి మద్దతు ఇచ్చేవారు ఒకవైపు.. పేదలు, గిరిజనులు, బీజేపీని వ్యతిరేకించే వారు మరోవైపు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

దేశంలోని ప్రజలందరికీ సమాన రాజకీయ హక్కులు ఉండాలని, ఎన్నికల ప్రక్రియలో ప్రతి పౌరుడికి సమాన ప్రాధాన్యం లభించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు వేర్వేరు రాజకీయ అభిప్రాయాలు ఉండవచ్చని, అయితే ఓటు హక్కు విషయంలో ఎలాంటి వివక్ష ఉండకూడదని కాంగ్రెస్ వాదిస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల సంఘం నిర్ణయాలపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో చర్చకు దారితీస్తున్నాయి.

మరో స్వాతంత్ర్య సంగ్రామంలా పోరాటం

ప్రస్తుత పరిణామాలను రేవంత్ రెడ్డి మరో స్వాతంత్ర్య సంగ్రామంతో పోల్చారు. ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును, రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతను పరిరక్షించేందుకు ప్రతిపక్షాలు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' నినాదంతో కూడిన ఉద్యమం దేశ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తుందని వ్యాఖ్యానించారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకంపై రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తడం, ఓటర్ల జాబితాల సవరణలోని లోపాలను బయటపెట్టడం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

సీఈసీ రాజీనామా, ఎస్ఐఆర్ ఉపసంహరణ డిమాండ్

ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ చేపడుతున్న నిరసనలకు సంబంధించి రేవంత్ రెడ్డి గతంలోనూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై కేంద్రం స్పందించకపోతే బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ పోరాటాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

జాతీయ స్థాయిలో కొనసాగుతున్న నిరసనలు

ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్నికల సంఘం పనితీరుపై ఇండియా కూటమి నేతలు దిల్లీలో నిరసనలు కొనసాగిస్తున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పునఃపరిశీలన జరగాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. ఈ వివాదం ఓటర్ల జాబితా సవరణకే పరిమితం కాకుండా ఎన్నికల సంఘం స్వతంత్రత, రాజ్యాంగబద్ధ సంస్థల జవాబుదారీతనం, అర్హులైన పౌరుల ఓటు హక్కుల పరిరక్షణ వంటి విస్తృత అంశాలపై చర్చకు దారితీస్తోంది.

కేంద్రం, ఎన్నికల సంఘం స్పందనపై ఆసక్తి

రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం నుంచి వచ్చే అధికారిక స్పందనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఓటర్ల జాబితాల సవరణలో తప్పులు జరిగితే వాటిని సరిదిద్దేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా ఎలాంటి భరోసా కల్పిస్తారు? కమిషనర్ల మధ్య నిర్ణయాల విషయంలో తలెత్తినట్లు చెబుతున్న విభేదాలపై స్పష్టత ఇస్తారా? అనే ప్రశ్నలు చర్చకు వస్తున్నాయి. మొత్తంగా, ఎస్ఐఆర్ ప్రక్రియను కేంద్రం, ఎన్నికల సంఘం సమర్థిస్తున్న విధానం ఒకవైపు ఉండగా, దాని అమలుపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు మరోవైపు ఉన్నాయి. ఈ వివాదంలో ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు, అధికారిక గణాంకాలు, ఎన్నికల సంఘం వివరణలు, న్యాయపరమైన పరిశీలన ద్వారా మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలవాలంటే ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరగడం, అర్హులైన ప్రతి ఓటరుకు తన హక్కును వినియోగించుకునే అవకాశం ఉండటం కీలకం.

భద్రతకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

లీ అసోసియేట్స్ సంస్థకు అప్పగించింది. ఆ సంస్థ రూపొందించిన నివేదికను ముఖ్యమంత్రి పరిశీలించారు. నగరంలోని ఐటీ, ఆర్థిక సేవల రంగాలు విస్తరించిన ప్రాంతాల్లో ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మూడు కారిడార్లను ప్రాథమికంగా ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది.

వాటిలో హైటెక్‌సిటీ--రాయదుర్గం నాలెడ్జ్ సిటీ, కొండాపూర్--ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, రాయదుర్గం--కూకట్‌పల్లి మార్గాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఉద్యోగులు, ఐటీ నిపుణులు, ఇతర ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉండటంతో పీఆర్‌టీఎస్ వంటి ప్రత్యామ్నాయ రవాణా వ్యవస్థ ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అయితే ఈ కారిడార్ల తుది రూపకల్పన, నిర్మాణం, అమలుకు సంబంధించిన పూర్తి వివరాలు తదుపరి అధ్యయనాల ఆధారంగా ఖరారు కావాల్సి ఉంది.

నాలుగో కారిడార్‌పై మరింత కసరత్తు

నాలుగో కారిడార్‌గా సచివాలయం, ట్యాంక్‌బండ్, అసెంబ్లీ, లక్డీకాపూల్ పరిసర ప్రాంతాలను కలుపుతూ ప్రతిపాదన రూపొందించారు. ఈ మార్గాన్ని మరింత సమగ్రంగా పరిశీలించి, ప్రయాణికులకు గరిష్ఠ ప్రయోజనం కలిగేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. రాణిగంజ్ వరకు అనుసంధానం సాధ్యమవుతుందా అనే అంశంపైనా అధ్యయనం చేయాలని ఆదేశించారు.ల ఈ మార్గంలో రైల్వే ట్రాక్‌లు, ఇప్పటికే ఉన్న రవాణా మౌలిక సదుపాయాలు, మార్గం ఎంపికకు సంబంధించిన సాంకేతిక సమస్యలు సవాళ్లుగా మారే అవకాశముంది. అందువల్ల భౌగోళిక పరిస్థితులు, నిర్మాణానికి అవసరమైన స్థలం, ఇతర రవాణా వ్యవస్థలతో అనుసంధానం, ప్రయాణికుల రద్దీ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సి ఉంది.

భద్రతకు పెద్దపీట

పీఆర్‌టీఎస్ ప్రాజెక్టులో సాంకేతికత ఎంపిక, ప్రయాణికుల భద్రత అత్యంత కీలక అంశాలుగా ప్రభుత్వం పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవస్థ నిర్మాణానికి ఒక్కో కిలోమీటరుకు సుమారు రూ.120 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు వ్యయం అవుతుందని ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయి.



ఇంత భారీ పెట్టుబడి పెట్టే ప్రాజెక్టులో ఆదాయాన్ని మాత్రమే కాకుండా ప్రయాణికుల భద్రత, నిర్వహణ సామర్థ్యం, దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం స్పష్టం చేసినట్లు సమాచారం.

మూడు కారిడార్లలో ఏ మార్గం ద్వారా ఎక్కువమందికి ప్రయోజనం చేకూరుతుంది? ఎక్కడ ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది? ఏ సాంకేతిక పరిజ్ఞానం సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తుంది? వంటి అంశాలపై సంబంధిత సంస్థ మరింత అధ్యయనం చేయనుంది. ప్రతి కారిడార్‌కు మూడు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించి, వాటి ప్రయోజనాలు, పరిమితులు, సాంకేతిక సాధ్యాసాధ్యాలను విశ్లేషించనున్నట్లు సమాచారం.

మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీతో అనుసంధానం

పీఆర్‌టీఎస్ వ్యవస్థ ప్రధాన లక్ష్యం నగరంలోని వివిధ ప్రజారవాణా మార్గాల మధ్య చివరి దశ అనుసంధానాన్ని మెరుగుపరచడం. మెట్రో స్టేషన్లు, ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్సు మార్గాలకు సులభంగా చేరుకునే అవకాశం కల్పిస్తే వ్యక్తిగత వాహనాలపై ఆధారపడటం తగ్గే వీలుంటుంది. అయితే ఈ ప్రయోజనాలు వాస్తవ రూపం దాల్చాలంటే స్టేషన్ల ఎంపిక, మార్గాల అనుసంధానం, ప్రయాణ సమయం, టికెటింగ్ విధానం, నిర్వహణ వంటి అంశాలను సమర్థంగా ప్రణాళిక చేయాల్సి ఉంటుంది.

ప్రస్తుతం ప్రతిపాదనల పరిశీలన, సాంకేతిక అధ్యయనాల దశలో ఉన్న ఈ ప్రాజెక్టు తుది రూపం, నిర్మాణ షెడ్యూల్, అమలు విధానం తదుపరి నిర్ణయాలపై ఆధారపడి ఉంటాయి.

మెట్రో జీసీ టెండర్ గడువు మరోసారి పొడిగింపు

మరోవైపు, పాతబస్తీతో సహా నాలుగు మెట్రోరైలు కారిడార్ల పర్యవేక్షణకు సంబంధించి జనరల్ కన్సల్టెన్సీ (జీసీ) నియామకానికి పిలిచిన టెండర్ గడువును అధికారులు మరోసారి పొడిగించారు. తొలుత పొడిగించిన గడువు అక్టోబరు 8తో ముగిసినా, అప్పటివరకు సంస్థల నుంచి తగిన స్పందన రాకపోవడంతో అక్టోబరు 22 వరకు అవకాశం కల్పించినట్లు అధికార వర్గాల సమాచారం. ఈ గడువు పొడిగింపుతో అర్హత కలిగిన సంస్థలు టెండర్ ప్రక్రియలో పాల్గొనేందుకు మరింత సమయం లభించనుంది. జీసీ నియామకం ద్వారా ప్రతిపాదిత మెట్రో కారిడార్లకు సంబంధించిన సాంకేతిక, ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ పనులకు అవసరమైన నిపుణుల సహకారం అందుబాటులోకి రావచ్చని భావిస్తున్నారు. మొత్తంగా, హైదరాబాద్ రవాణా వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగా పీఆర్‌టీఎస్ ప్రతిపాదనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ప్రాథమిక అంగీకారం తుది ఆమోదం కాదనే విషయాన్ని గమనించాలి. కారిడార్ల ఎంపిక, సాంకేతిక అధ్యయనాలు, వ్యయ అంచనాలు, భద్రతా ప్రమాణాలపై స్పష్టత వచ్చిన తర్వాతే ప్రాజెక్టు అమలు దిశగా తదుపరి అడుగులు పడనున్నాయి.

పట్టభద్రుల ఓటు నమోదు కోసం ఓటరుకార్డు తప్పనిసరి కాదు

పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు నమోదు కోసం ఓటరు కార్డు వివరాలు తప్పనిసరి కాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్?తో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఓటరు కార్డు నంబరు, ఇతర వివరాలు తప్పనిసరిగా కావాలని ఎన్నికల అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీఈఓ తెలిపారు. కేవలం ఓటరు కార్డు నంబరు, వివరాలు లేవన్న కారణంగా ఓటు నమోదు కోసం గ్రాడ్యుయేట్లు సమర్పించిన ఫారం-18 తిరస్కరించడానికి వీల్లేదని కలెక్టర్లు, ఈఆర్‌వోలకు స్పష్టతనిస్తూ సీఈఓ సుదర్శన్?రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

వీరే ఓటరుగా నమోదు చేసుకోవాలి

రాష్ట్రంలోని వరంగల్-ఖమ్మం-నల్గొండతో పాటు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం 2027 మార్చిలో ముగియనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు గత నెల 17న ఓటర్ల జాబితాకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హత పొందాలంటే, పట్టభద్రులు తమ డిగ్రీని పూర్తి చేసి ఈ ఏడాది నవంబర్ 1 నాటికి మూడేళ్లు పూర్తయి ఉండాలి. దీంతో పాటు ముందుగా పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో భాగంగా వారి వివరాలతో 'ఫారం-18'ను నింపాల్సి ఉంటుంది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సదుపాయం

ఓటరు నమోదు కోసం డీఈఓ, ఈఆర్ఓ, ఏఈఆర్ఓ కార్యాలయాల్లో ఫారం-18 పత్రాలు అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులను పోస్ట్ ద్వారా కూడా ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలకు పంపొచ్చు. లేదా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ http://ceotelangana.nic.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించే సదుపాయం కూడా ఉంది. అయితే, గత పట్టభద్రుల ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నా ఇప్పుడు మళ్లీ ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. ఈ ఓటర్ల నమోదు ప్రక్రియ నవంబర్ 6 వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారులు ప్రకటించారు.

గెలుపే లక్ష్యంగా పార్టీల కసరత్తులు

తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గం నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్?రెడ్డిని, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గం నుంచి సామ రామ్మోహన్?రెడ్డిని బరిలోకి దించాలని నిర్ణయించింది. ఇప్పటికే వీరు తమ నియోజకవర్గాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పాటు, ఓటర్ల నమోదు ప్రక్రియను కూడా పర్యవేక్షిస్తున్నారు. తాజాగా పలు ప్రాంతాలకు ఇన్?ఛార్జ్?లను సైతం నియమించారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దాదాపు 70కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలను ప్రతిబింబించే ఈ ఎమ్మెల్సీ స్థానాల ఫలితాలను రాబోయే శాసనసభ ఎన్నికలకు ముందు వీటిని సెమీ ఫైనల్?గా భావిస్తోంది. ఇందులో భాగంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

-మొదటిపేజీ తరువాయి

మరికొందరికి తొలిసారిగా గవర్నర్ పదవులు కేటాయించారు. తాజా నిర్ణయం ప్రకారం సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ మాథూర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించారు. కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు తమిళనాడు బాధ్యతలు అప్పగించారు. ఝార్ఖండ్‌కు చెందిన సీనియర్ నాయకుడు బ్రిజ్ మోహన్ రామ్‌ను ఒడిశా గవర్నర్‌గా నియమించారు. డాక్టర్ సుధా యాదవ్‌కు కర్ణాటక గవర్నర్ బాధ్యతలు అప్పగించగా, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్‌ను ఉత్తరాఖండ్ గవర్నర్‌గా నియమించారు. దుష్యంత్ గౌతమ్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్

గవర్నర్ల నియామకాల్లో ప్రధాన మార్పుగా కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సిక్కిం గవర్నర్‌గా పనిచేస్తున్న ఓం ప్రకాశ్ మాథూర్‌ను కేరళకు నియమించారు. దీంతో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.

కొత్తగా నలుగురికి అవకాశం

ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు బ్రిజ్ మోహన్ రామ్, డాక్టర్ సుధా యాదవ్, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్, దుష్యంత్ గౌతమ్‌లను నియమించారు. ఈ నియామకాలతో ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవులకు కొత్త వ్యక్తులు బాధ్యతలు చేపట్టనున్నారు. గవర్నర్లు రాష్ట్రాల్లో రాజ్యాంగ పరిరక్షణ, శాసనసభ సమావేశాలకు సంబంధించిన రాజ్యాంగపరమైన విధులు, ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సందర్భోచిత బాధ్యతలు నిర్వహిస్తారు.

బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అమలు

రాష్ట్రపతి భవన్ ప్రకటన ప్రకారం ఈ నియామకాలు సంబంధిత వ్యక్తులు తమ కొత్త పదవుల బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. కొత్త గవర్నర్లు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వహించనున్నారు. ఆరు రాష్ట్రాలకు సంబంధించి చేపట్టిన ఈ నియామకాలు, బదిలీలు దేశవ్యాప్తంగా రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

కొత్త గవర్నర్ల జాబితా

కేరళ -- ఓం ప్రకాశ్ మాథూర్
తమిళనాడు -- రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్
ఒడిశా -- బ్రిజ్ మోహన్ రామ్
కర్ణాటక -- డాక్టర్ సుధా యాదవ్
ఉత్తరాఖండ్ -- డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్
సిక్కిం -- దుష్యంత్ గౌతమ్

దిల్లీ వదిలి వెళ్లొద్దు..

దిల్లీ: తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తాము తదుపరి సమాచారం ఇచ్చేంత వరకు దిల్లీని విడిచి వెళ్లవద్దని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలు, కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) నిర్ణయాలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తదితర అంశాలపై ఇండియా కూటమి చేపడుతున్న ఆందోళనల్లో కాంగ్రెస్ నేతలు చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు దిల్లీలోనే అందుబాటులో ఉండాలని పార్టీ నాయకత్వం సూచించినట్లు సమాచారం.

దిల్లీకి భారీగా తరలివెళ్లిన నేతలు

ఇండియా కూటమి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు మద్దతుగా ఆదివారం సాయంత్రం తెలంగాణ కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో దిల్లీకి చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు హస్తినకు వెళ్లారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై ప్రతిపక్షాలు తమ నిరసనను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర నేతల భాగస్వామ్యం ప్రాధాన్యం సంతరించుకుంది.

పోరాటం మరికొన్ని రోజులు

ఇండియా కూటమి చేపడుతున్న నిరసనలు, ర్యాలీలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్న నేపథ్యంలో తెలంగాణ నేతలు మధ్యలోనే తిరిగి రాష్ట్రానికి రావద్దని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచించినట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్ఠానం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు దిల్లీలోనే ఉండాలని స్పష్టం చేసినట్లు సమాచారం. నిరసన కార్యక్రమాల్లో సమన్వయంతో వ్యవహరించాలని, పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నాయకత్వం భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

సంపాదకీయం

జ్ఞానేశ్ ఇష్యూలో కాక్రోచ్‌లకు కాంగ్రెస్ షాక్

కాక్రోచ్ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్‌ను కాపాడుకునేందుకు రాహుల్ వేస్తున్న ఎత్తుగడలు ప్రస్తుతానికి తిరుగులేని ఫలితాలనిస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీ ఉద్యమం సందర్భంగా జంతర్ మంతర్ వద్ద బైఠాయించి, ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైన కాక్రోచ్ జనతా పార్టీ విపక్ష స్పేస్‌లో అప్పట్లో భారీ మైలేజీని కొల్లగొట్టింది. విద్యార్థి, యువజన ఉద్యమాలను తమ ఖాతాలో వేసుకుంటూ ఆ పార్టీ సృష్టించిన ప్రభంజనం కాంగ్రెస్ ఉనికికే సవాలుగా నిలిచింది. సరిగ్గా అదే అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న హస్తం పార్టీ అగ్రనాయకత్వం.. కేంద్ర ఎన్నికల సంఘం వివాదంలో ఆ తప్పు మళ్లీ జరగకూడదని పక్కా వ్యూహంతో బరిలోకి దిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను టార్గెట్ చేస్తూ కాక్రోచ్‌లు మొదలుపెట్టిన నిరసన స్వరాన్ని కాంగ్రెస్ తెలివిగా తన అధీనంలోకి తీసుకుంది.ప్రస్తుతం జాతీయ మీడియాలోనూ, సోషల్ మీడియా ట్రెండ్స్‌లోనూ కేవలం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల గురించే చర్చ సాగుతోంది. ఆకాశవాణి భవన్ ఆవరణలో 9 గంటల పాటు చెట్టు కింద బైఠాయించడం, జంతర్ మంతర్ వద్ద ప్రియాంక గాంధీ నడిరోడ్డుపై పడుకుని నిరసన తెలపడం, రాహుల్ గాంధీ ఎఫ్ఐఆర్‌లు నా మెడల్స్ అంటూ దూకుడుగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం వంటి పరిణామాలు కాక్రోచ్ పార్టీ పిలుపునిచ్చిన ఆందోళనలను పూర్తిగా నీరుగార్చాయి. కేవలం నిరసనలకే పరిమితం కాకుండా.. రోజూ ఏపీలోని పార్లమెంట్ సభ్యుల నుంచి మొదలుకొని అగ్రనేతల వరకు ఎవరు ఎప్పుడు రోడ్డెక్కాలి, ఎక్కడ డిటెన్షన్ కావాలనే పక్కా డైలీ షెడ్యూల్‌ను కాంగ్రెస్ ముందే సిద్ధం చేసుకుని నడిపిస్తోంది. ఫలితంగా, ఉద్యమ పార్టీగా పేరున్న కాక్రోచ్‌ల నిరసనలకు మీడియాలో కనీస ప్రాధాన్యత కూడా దక్కని పరిస్థితి తలెత్తింది.ధర్మేంద్ర ప్రధాన్ వ్యవహారంలో ఆ ఘనత మొత్తం కాక్రోచ్‌ల ఖాతాలోకి వెళ్లిపోవడంతో చేతులు కాలిన కాంగ్రెస్.. జ్ఞానేశ్ కుమార్ ఇష్యూలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా సీఈసీ రాజీనామా చేయడమో లేక కేంద్రం దిగిరావడమో జరిగితే.. ఆ విజయం కేవలం కాంగ్రెస్ పార్టీ , ఇండియా కూటమి పోరాటం వల్లే సాధ్యమైందనే నేరేటివ్‌ను ప్రజల్లో బలంగా నాటడమే రాహుల్ టీమ్ అసలు లక్ష్యం. సీఈసీ అంశంపై తాము రోడ్లపైకి వచ్చి అరెస్టులు కావడం ద్వారా.. కాక్రోచ్ పార్టీని కేవలం అండర్‌గ్రౌండ్ కార్యకర్తల స్థాయికే పరిమితం చేసి, తామే అసలైన ప్రజాస్వామ్య పోరాట శక్తులమని దేశానికి చాటడంలో కాంగ్రెస్ వ్యూహం ముందడుగు వేసింది.ఈ ఆధిపత్య పోరులో కాక్రోచ్‌లు అంత సులభంగా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. అక్టోబర్ 10న జంతర్ మంతర్‌ను భారీ ఎత్తున ముట్టడిస్తామని వారు ఇప్పటికే గడువు విధించి, తమ శ్రేణులను ఢిల్లీకి తరలించే సన్నాహాల్లో ఉన్నారు. కానీ, ఆ ముట్టడి రోజున కూడా కాంగ్రెస్ ఊరికే కూర్చునే అవకాశం కనిపించడం లేదు. అప్పటికే పార్లమెంట్ సభ్యులు, కూటమి సీనియర్ నేతలతో కలిసి మరింత పెద్దఎత్తున ప్రత్యక్ష నిరసనలను హోరెత్తించి, కాక్రోచ్‌ల కార్యక్రమాన్ని పూర్తిగా హైజాక్ చేయడానికి కాంగ్రెస్ గ్రౌండ్‌వర్క్ సిద్ధం చేస్తోంది. బీజేపీతో నేరుగా తలపడటంతో పాటు.. విపక్ష స్థానాన్ని ఆక్రమించాలనుకుంటున్న కాక్రోచ్‌లను వెనక్కి నెట్టి, తనే ఏకైక ప్రత్యామ్నాయ శక్తి అని నిరూపించుకోవడమే కాంగ్రెస్ అసలు రాజకీయ పోరాటంగా మారిం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేతో పాటు ముఖ్య నేతలు సౌరభ్ దాస్, అశుతోష్ రాంకాలను కోర్టు విడుదల చేసింది. శనివారం విమానం దిగగానే విమానాశ్రయం నుంచే వారిని ముందస్తుగా కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, ఆదివారం ఉదయం ఢిల్లీ క్యాంట్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఏడాది పాటు దేశంలో ఎలాంటి శాంతిభద్రతల విఘాతానికి లేదా శాంతిభంగానికి పాల్పడకూడదనే కఠిన షరతుపై రూ.50,000 ముందస్తు బెయిల్ బాండ్‌తో కోర్టు వారికి ఉపశమనం కల్పించింది.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సిజెపి ఈ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని భావించినప్పటికీ, పోలీసులు విమానాశ్రయంలోనే దిప్కే బృందాన్ని అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. విమానం లోపలికే వచ్చి పోలీసులు తమను అరెస్టు చేస్తున్న దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దిప్కే, ఇది అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు.జంతర్ మంతర్ వద్ద జనం గుమిగూడకుండా నగరవ్యాప్తంగా భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసిన ఢిల్లీ పోలీసులు, నిరసనకారులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. శనివారం నాటి ఆందోళనల్లో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు సుమారు 3,000 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని అర్ధరాత్రి వేళ విడుదల చేశారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీని కూడా శనివారం రాత్రి పొద్దుపోయాక పోలీసులు విడుదల చేశారు.సిజెపి అగ్రనేతలు విడుదలైనప్పటికీ, ఢిల్లీ వ్యాప్తంగా ఇంకా పోలీసుల పహారా కొనసాగుతోంది. రాజధానిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండటానికి ముందుజాగ్రత్త చర్యలు కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని విమర్శిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు తమ పోరాటాన్ని చట్టబద్ధంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

తమిళనాడు రాజకీయ వాతావరణంలో

అపూర్వమైన మార్పు

దక్షిణాది రాజకీయాల్లో, ముఖ్యంగా తమిళనాట గత కొన్ని దశాబ్దాలుగా కనిపిస్తూ వస్తున్న ఒక సంప్రదాయానికి ప్రస్తుత పరిణామాలు పూర్తి భిన్నంగా నిలుస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులో పర్యటించిన ప్రతిసారీ రాజకీయ ఉద్రిక్తత, వ్యతిరేకత సర్వసాధారణంగా జరిగేది. ప్రతిపక్షాలు, కొన్ని ప్రత్యేక సంఘాలు గో బ్యాక్ మోదీ అంటూ నినాదాలు చేయడం, ఆకాశంలో నల్ల బెలూన్లు ఎగరేయడం, రోడ్లపై నల్లజెండాలతో నిరసనలు తెలపడం ఆనవాయితీగా వస్తోంది. కానీ, తాజాగా చెన్నై మెట్రో ఫేజ్-2 ప్రారంభోత్సవం , వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ప్రధాని మోదీ రాష్ట్రంలో పర్యటించిన తీరును పరిశీలిస్తే, తమిళనాడు రాజకీయ వాతావరణంలో అపూర్వమైన మార్పు వచ్చినట్లు స్పష్టమవుతోంది.ఈ సారి ప్రధాని పర్యటనలో ఎలాంటి నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు జరగలేదు చివరికి ఎప్పుడూ వ్యతిరేకించే డీఎంకే సహా ఏ ఇతర రాజకీయ పార్టీ , సంఘం కూడా మోదీ టూర్‌ను వ్యతిరేకిస్తూ నల్లజెండాలు ప్రదర్శించలేదు. ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి సీ. జోసెఫ్ విజయ్ స్వయంగా ప్రధానికి ఘనంగా స్వాగతం పలకడం, ఆ తర్వాత ఇద్దరు నేతలు కలిసి ఒకే వేదికపై కనిపించడమే కాకుండా మెట్రో రైలులో కలియతిరగడం వంటి పరిణామాలు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పర్యటన ముగియడం తమిళ రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది పలికింది.ఈ మౌనానికి, నిరసనల విరమణకు రాజకీయ సమీకరణాలే ప్రధాన కారణం. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలనే కోణంలో అధికార పక్షం వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతోంది. కేవలం రాజకీయ విమర్శలు, ఎడతెగని వ్యతిరేకత కంటే రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి ప్రాజెక్టుల సాధనే ముఖ్యమనే భావన క్రమంగా బలపడుతోంది. గతంలో మాదిరిగా కేంద్ర నాయకత్వంపై అనవసరమైన ప్రతిఘటనను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమం, మెట్రో వంటి బృహత్తర ప్రాజెక్టుల భాగస్వామ్యం వైపు రాష్ట్ర నాయకత్వం మొగ్గుచూపడం తమిళనాట వస్తున్న సానుకూల మార్పుకు నిదర్శనం.బీజేపీని సంప్రదాయంగా వ్యతిరేకించే డీఎంకేలోనూ మార్పు వచ్చింది. అలా వ్యతిరేకించినా ప్రయోజనం లేకపోవడంతో సైలెంట్ అయిపోయింది. రాబోయే కాలంలో తమిళనాడు రాజకీయ ముఖచిత్రం ఏ విధంగా మారబోతుందో చెప్పడానికి ప్రధాని మోదీ ఈ తాజా పర్యటన ఒక బలమైన సంకేతంగా నిలిచిందని అనుకోవచ్చు.

తెలుగు గంగ నీటిపై చర్చలు



తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి వస్తున్న తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పర్యటన తెలుగు, తమిళ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. ప్రతిష్టాత్మక విజయవాడ ఉత్సవ్ 2.0 సాంస్కృతిక వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా విజయ్ విచ్చేస్తున్నప్పటికీ.. ఈ పర్యటనకు చాలా ప్రాధాన్యత ఉంది. ఇరు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అంతర్రాష్ట్ర సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో విజయ్ ప్రత్యేకంగా చర్చలు జరపనున్నారు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కూడా సీఎం విజయ్ ముఖాముఖి భేటీ కానున్నారు.ఈ భేటీలో ప్రధానంగా చర్చకు రానున్న అంశం తెలుగు గంగ నీటి పంపకాలు. చెన్నై నగర దాహార్తిని తీర్చేందుకు ఉద్దేశించిన చారిత్రక ఒప్పందం ప్రకారం తమిళనాడుకు సరైన కోటాలో కృష్ణా జలాలు అందడం లేదన్న అసంతృప్తి చెన్నై వర్గాల్లో బలంగా ఉంది. కండలేరు రిజర్వాయర్ నుంచి పూండికి చేరాల్సిన నీటి పరిమాణంలో ఏర్పడుతున్న సాంకేతిక, క్షేత్రస్థాయి అడ్డంకులు, కాల్వల నిర్వహణ, బకాయిలు వంటి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ ఉన్నత స్థాయి సమావేశం వేదిక కానుంది. తమిళనాడు ప్రజల తాగునీటి అవసరాలకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సీఎం విజయ్ ఏపీ ప్రభుత్వాన్ని కోరనుండగా.. పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలు కాంక్షించే చంద్రబాబు సైతం దీనిపై సానుకూల రోడ్‌మ్యాప్‌ను ప్రతిపాదించే అవకాశముంది.నీటి సమస్యలతో పాటు ఈ భేటీకి అత్యంత బలమైన జాతీయ రాజకీయ ప్రాధాన్యత కూడా ఉంది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న వేళ.. ప్రతిపాదిత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయన్న భయం నెలకొంది. ఈ కీలక అంశంపై దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా కేంద్రంతో సమన్వయం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రయత్నాలు సాగిస్తున్నారు. విజయ్-చంద్రబాబుల చర్చల్లో డీలిమిటేషన్ అంశం ప్రధాన ఎజెండాగా మారనుందని, దక్షిణాది రాజకీయ స్వరాన్ని ఢిల్లీ వేదికగా బలంగా వినిపించేందుకు ఒక ఉమ్మడి కార్యాచరణపై అభిప్రాయాలు పంచుకునే వీలుందని భావిస్తున్నారు.ఇద్దరు సూపర్ స్టార్లు విజయ్ ? పవన్ కల్యాణ్ భేటీ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. సినిమా రంగంలో అగ్ర హీరోలుగా వెలుగొంది, ప్రజా సమస్యలపై పార్టీలను స్థాపించి ఎన్నికల సమరంలో విజయం సాధించిన ఈ ఇద్దరు నాయకుల ఆలోచనలు, సిద్ధాంతాలు, దక్షిణాది యువత సాధికారత అంశాలు ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చే వీలుంది. అటు సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొంటూనే, ఇటు కీలకమైన అంతర్రాష్ట్ర వివాదాలు, జాతీయ రాజకీయ సమీకరణాలపై విస్తృత చర్చలు జరపడం ద్వారా సీఎం విజయ్ అమరావతి పర్యటన సరికొత్త సమీకరణాలకు నాంది పలికేలా కనిపిస్తోంది.

టార్గెట్ 100 గిగావాట్ పవర్



న్యూఢిల్లీ : వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. 2047 బ్లూ ప్రింట్ రెడీ చేసిన కేంద్రం.. దానికి తగ్గట్లుగా చర్యలు చేపడుతోంది. అభివృద్ధికి విద్యుత్ ముఖ్యం.. అది కూడా భారీగా కావాలి. అందుకు తగినట్లుగా అణువిద్యుత్ పై కేంద్రం ఫోకస్ పెట్టింది.2047 నాటికి దేశంలో 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రైవేట్ రంగానికి ద్వారాలు తెరిచినట్లు అణుశక్తి కమిషన్ చైర్మన్ అజిత్ కుమార్ మొహంతి వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రైవేట్ కంపెనీలు 7.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టి, 30 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయని పేర్కొన్నారు.ప్రస్తుతం భారత్‌లో 9 గిగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉండగా, ప్రభుత్వ సంస్థ ఔఖఅఎఒ 24 రియాక్టర్లను నడుపుతోంది. మరో 17 రియాక్టర్ల నిర్మాణం జరుగుతోంది. అణురంగాన్ని వేగవంతం చేసేందుకు తెచ్చిన శాంతి చట్టంతో ప్రైవేట్ కంపెనీల ప్రవేశానికి మార్గం సుగమమైందని ఐదేళ్లలో ప్రైవేట్ సంస్థలూ రియాక్టర్లను నిర్వహిస్తాయని ంఇఅ తెలిపింది. ఒక మెగావాట్ అణు విద్యుత్ ఉత్పత్తికి 25 కోట్లు ఖర్చవుతుందని, ఉక్కు, సిమెంట్, భారీ పరిశ్రమల అవసరాలకు స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల తయారీని ప్రభుత్వం పరిశీలిస్తోంది.“ప్రభుత్వ రంగ సంస్థ అయిన ‘న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్’ ప్రస్తుతం 24 రియాక్టర్లను నిర్వహిస్తోంది. ప్రైవేట్ సంస్థలు కూడా అణు విద్యుత్ రంగంలోకి రావాలని భావిస్తున్నాం. అందుకే కొత్తగా శాంతి చట్టాన్ని తీసుకువచ్చాం. రాబోయే ఐదేళ్లలో ఒకటి రెండు ప్రైవేట్ రంగ సంస్థలు రియాక్టర్లను నిర్వహిస్తాయని ఆశిస్తున్నాను. 2047 నాటికి వారి నుంచి సుమారు 30 ఉచి విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మేము అంచనా వేస్తున్నాం. 1 ఓచి విద్యుత్ ఉత్పత్తికి సుమారు రూ. 25 కోట్ల ఖర్చు అవుతుంది” అని మొహంతి పేర్కొన్నారు.దేశీయ వనరైన థోరియంను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా భారత్ మూడంచెల అణు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తోంది. మొదటి దశలో యురేనియం ఇంధనంగా వాడే రియాక్టర్లను ఉపయోగిస్తారు. ఇవి పనిచేస్తున్నప్పుడు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు, ప్లూటోనియం-239ను కూడా ఉత్పత్తి చేయగలవు. వాడిన అణు ఇంధనాన్ని పునఃప్రక్రియ చేయడం ద్వారా దీనిని తిరిగి పొందవచ్చని మొహంతి అన్నారు. ఇలా తిరిగి పొందిన ప్లూటోనియంను ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ టెక్నాలజీ ఆధారంగా రెండో దశలో ఉపయోగిస్తారు. ఈ దశ అదనపు విచ్ఛిన్న పదార్థాల ఉత్పత్తికి మద్దతు ఇవ్వడానికి, చివరికి థోరియం వినియోగాన్ని సులభతరం చేయడానికి రూపొందించిందని అన్నారు. “మూడో దశలో థోరియంను అణు ఇంధనంగా ఉపయోగపడే విచ్ఛిన్న పదార్థంగా మార్చాలని భావిస్తున్నారు. థోరియంను ముందుగా తగిన విచ్ఛిన్న పదార్థంగా మార్చకుండా నేరుగా సంప్రదాయ రియాక్టర్ ఇంధనంగా ఉపయోగించలేరు. ఈ సాంకేతిక సవాలును అధిగమించి, దేశీయ వనరులను మరింతగా ఉపయోగించుకునే అణు ఇంధన చక్రానికి అంతిమంగా మద్దతు ఇవ్వడానికే భారత్ మూడు- దశల కార్యక్రమాన్ని రూపొందించింది.” అని మొహంతి అన్నారు.మోనజైట్ కలిగిన సముద్రతీర ఇసుకతో ముడిపడిన థోరియం వనరులు భారతదేశంలో గణనీయంగా ఉన్నాయి. “ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌తో సహా తీర రాష్ట్రాల్లో సముద్రతీర ఇసుక ఖనిజ నిక్షేపాలు ఉన్నాయి. వాటి నుంచి మోనజైట్‌ను వెలికితీయవచ్చు. వాటి నుంచి సరైన ప్రక్రియ ద్వారా థోరియంను తిరిగి పొందవచ్చు. ప్రపంచ థోరియం నిల్వల్లో 25 శాతం భారతదేశంలోనే ఉన్నాయి.” అని ఆయన తెలిపారు.ఈ క్రమంలో తమిళనాడులోని కల్పక్కంలో స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ విజయవంతంగా క్రిటికాలిటీని సాధించింది. ఇది అందుబాటులోకి వస్తే రష్యా తర్వాత వాణిజ్య ప్రాతిపదికన ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌ను నిర్వహిస్తున్న రెండో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనుంది.

రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు

తాగు, సాగు నీటి ఎద్దడి త లెత్తకుండా ముందస్తు ప్రణా ళికలు

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ : ఎల్ నినో వాతావరణం పరి స్థితులను అధిగమించేందు కు రైతులు అధైర్యపడ కుం డా ముందస్తు జాగ్రత్తలు పా టించాలని, రైతులకు ప్రభు త్వం అండగా ఉంటుందనీ వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు అన్నా రు. రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎ ల్-నినో ప్రభావం, సంబంధి త అంశాలపై సోమవారం హైదరాబాద్ నుండి ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి సంజ య్ జాజు, ఉన్నతాధికారు లతో కలిసి వ్యవసాయ శా ఖ మంత్రి వీడియో కాన్ఫరె న్స్ ద్వారా రైతులకు కీలక సూచనలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆది లాబాదు గ్రామీణ మండలం యాపల్ గూడ రైతువేదిక నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు, రైతులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శా ఖ మంత్రి మాట్లాడుతూ ఎ ల్ నినో ప్రభావంతో జలాశ యాల్లో, చెరువుల్లో నీటి మ ట్టాలు తగ్గే సూచనలు ఉ న్నందున రైతులు అధైర్య ప డకుండా ముందస్తు జాగ్రత్త లు పాటించాలని కోరారు. అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటల కంటే, త క్కువ నీటితో ఎక్కువ దిగు బడి ఇచ్చే ఆరుతడి పంట లు, ప్రత్యామ్నాయ పంట లు (వరికి బదులుగా ఆయి ల్ పామ్, పత్తి, మినుము లు, పెసర్లు, వేరుశనగ, కం దులు వంటి పంటలు) సా గు చేయడం శ్రేయస్కరమని స్పష్టం చేశారు. బోరుబావు లు, బావుల కింద మాత్రమే ఆధారపడి ఎక్కువగా వరి సాగు చేసే రైతులు నీటి ల భ్యతను అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవాలని సూ చించారు. రైతులకు అవస రమైన ప్రత్యామ్నాయ పంట ల విత్తనాలు, రుణాలు, డ్రి ప్ పరికరాలను ప్రాధాన్యతా క్రమంలో సిద్ధంగా ఉంచాల ని వ్యవసాయాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశా రు. గ్రామ స్థాయిలో రైతుల కు అవగాహన సదస్సులు నిర్వహించి, వాతావరణ స లహాలకు అనుగుణంగా సా గు చేపట్టేలా ప్రోత్సహించా లని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని వేళలా రైతులకు అం డగా ఉంటుందని, అధికారు ల సూచనలు పాటిస్తూ నీటి కొరత ముప్పు నుంచి పంట లను కాపాడుకోవాలని కోరా రు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఎల్ నినో పరి స్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచర ణ ప్రణాళికను సిద్ధం చేసిం దని తెలిపారు. మండలాల వారీగా నీటి లభ్యత, వాతా వరణ వివరాలను వ్యవ సా య విస్తరణ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రై తులకు తెలియజేస్తామని వెల్లడించారు. అంతేకాకుం డా, బిందు, తుంపర సేద్యం వంటి ఆధునిక నీటి యాజ మాన్య పద్ధతులను విని యోగించి ప్రతీ నీటి బొట్టు ను సమర్థవంతంగా వాడు కోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తాగు, సాగు నీటి ఎద్దడి త లెత్తకుండా ముందస్తు ప్రణా ళికలతో పటిష్ట చర్యలు తీ సుకుంటున్నామని భరోసా కల్పించారు. రైతులు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని, వ్యవసాయాధి కా రుల సలహాలతో నీటి లభ్య తను బట్టి ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూచించా రు. జిల్లా యంత్రాంగం రైతు ల వెంటే ఉంటుందని, ప్రతి రైతుకు అవసరమైన సాంకే తిక సహకారం, సలహాలు అందించేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జి ల్లా ఉద్యాన అధికారి గుడి మళ్ల సందీప్ కుమార్, మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరం చు శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ చైర్మ న్ గిమ్మ సంతోష్ రావు, పం చాయతీ అధికారి రమేష్, మండల అగ్రికల్చర్ అధికారి నాగేష్ రెడ్డి, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థ లు, ఇతర అధికారులు, సి బ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

రిమ్స్ ఎస్ఎన్సీయూ ఘటనలో 18 మంది శిశువులు డిశ్చార్జి



డిశ్చార్జి అయిన వారిలో మ హారాష్ట్రకు చెందిన వారు 7 మంది, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వారు 11 మంది

శిశువుల ఆరోగ్య పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ : ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలోని ప్రత్యేక నవజాత శి శు సంరక్షణ విభాగం (ఎస్ ఎన్ సీయూ) ఘటనకు సం బంధించి ఇప్పటివరకు 18 మంది శిశువులు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సో మవారం ఒక ప్రకటనలో తె లిపారు. డిశ్చార్జి అయిన శి శువుల్లో మహారాష్ట్రకు చెం దిన వారు ఏడుగురు, ఆది లాబాద్ జిల్లాకు చెందిన వా రు 11 మంది ఉన్నట్లు వెల్ల డించారు.డిశ్చార్జి అయిన శిశువుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చేందుకు సంబంధిత వైద్య బృందాలు, వైద్యాధికారు లతో సమన్వయం చేసుకుం టూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. శిశువులకు అవ సరమైన వైద్య సేవలు, ఆరో గ్య పర్యవేక్షణ, తదుపరి ఫా లోఅప్ సేవలు నిరంతరా యంగా అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొ న్నారు.శిశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతని స్తూ, వైద్య బృందాల ద్వారా వారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా స్పష్టం చేశారు.

వెస్ట్ బైపాస్‌లో కారు దగ్ధం..నలుగురు సజీవ దహనం

విజయవాడ విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డులో ఘోర ప్రమాదం జరిగింది, ఒక ఈవీ కారు డివైడర్ను ఢీకొని పూర్తిగా తగలబడిపోయింది. కారులో మంటలు చెలరేగి నలుగురు సజీవదహనం అయ్యారు. వారంతా స్పాట్లోనే దుర్మరణం పాలయ్యారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తి పరిస్థితి విషమంగా వుంది. వీరంతా నంబూరులో శు భకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతులు నున్న, నంబూరు వాసులుగా గుర్తించారు. మృతుల్లో నున్నకు చెందిన కొమ్మారెడ్డి రాందేవ్ (39), ఆయన తల్లి అరుణ వున్నారు. మృతుల్లో మరో చిన్నారితో పాటు నంబూరుకు చెందిన తిగురు విజయ ను గుర్తించారు. క్షతగాత్రుడిని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరవుతున్నారు. పోలీసులు సమాచారం అందుకుని సహాయక చర్యలు చేపట్టారు.

పోలింగ్ కేంద్రాలు తనిఖీ.

హోళగుంద : మండల పరిధిలోని ఎల్లార్తి,నేరనికి,నేరనికి తండా గ్రామాల్లో సోమవారం మండల అభివృద్ధి అధికారి సయ్యద్ ఉమర్,ఉప మండల అభివృద్ధి అధికారి చక్రవర్తి,ఎస్ఐ దిలీప్ కుమార్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్,వెలుతురు వంటి తదితర సౌకర్యాలను పరిశీలించడం జరిగిందన్నారు.వీరి వెంట పంచాయతీ అభివృద్ధి అధికారి రంగస్వామి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఘనంగా నిర్వహించిన ఆర్పీఎఫ్ రైజింగ్ డే వేడుకలు.

ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కె . రాజగోపాల రెడ్డికి ప్రతిష్ఠాత్మక 'రాష్ట్రపతి పోలీస్ పతకం' బహుకరణ...

హర్షం వ్యక్తం చేసిన డీఎస్పీ, ఆర్పీఎఫ్ అధికారులు మరియు సిబ్బంది...

రేణిగుంట : రైల్వే రక్షణ దళం (ఆర్పిఎఫ్) లో విశిష్ట సేవలు అందించిన గుంతకల్ డివిజన్, రేణిగుంట ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ కె . రాజగోపాల రెడ్డి ప్రతిష్ఠాత్మకమైన "రాష్ట్రపతి పోలీస్ పతకం" (ప్రెసిడెంట్ మెడల్ ఫర్ డిస్టింగుషెడ్ సర్వీసెస్) అందుకున్నారు.ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఘనంగా నిర్వహించిన ఆర్పిఎఫ్ రైజింగ్ డే వేడుకల్లో ఆయనకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేశారు. దశాబ్దాలుగా రైల్వే ఆస్తుల పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, క్రమశిక్షణ మరియు అంకితభావంతో కూడిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ పురస్కారం లభించింది.

అభినందనల వెల్లువ:

కె . రాజగోపాల రెడ్డి కి రాష్ట్రపతి పతకం లభించడం పట్ల గుంతకల్ డివిజన్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఏ ఎస్ సి / జి టి ఎల్ , ఆర్పీఎఫ్ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు మరియు ఆర్పీఎఫ్ సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్పీఎఫ్ అధికారులు మాట్లాడుతూ రాజగోపాల రెడ్డి నిబద్ధత, కర్తవ్య నిర్వహణ మరియు సేవా తత్పరతకు దక్కిన తగిన గౌరవం ఇది. ఆయన సాధించిన ఈ ఘనత గుంతకల్ డివిజన్ ఆర్పీఎఫ్ వర్గానికి ఎంతో గర్వకారణం. ఆయన ప్రస్థానం భావితరాల ఆర్పీఎఫ్ సిబ్బందికి నిరంతరం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది" అని కొనియాడారు.

ఫిర్యాదుల పరిష్కారంపై నిర్లక్ష్యం వద్దు

ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి: ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయొద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న ప్రభుత్వ సేవలపై ఆరా తీశారు. ప్రస్తుతం పీజీఆర్ఎస్ విధానం ద్వారా ప్రజల సమస్యలను వీలైనంత మేరకు పరిష్కరించగలుగుతున్నామని, మరింత వేగంగా, సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించాలని సీఎస్ సాయి ప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆ సమావేశంలో 175 నియోజకవర్గాల నోడల్ అధికారులు ఫిర్యాదులు స్వీకరించిన తర్వాత వాటిని పరిష్కరించే విషయంలో ఉద్యోగులకు, అధికారులకు జవాబుదారీతనం ఉండేలా చూడాలన్నారు. వివిధ శాఖలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని... జారీ చేస్తున్న జీవోలను వక్రీకరిస్తూ ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపుతున్నారన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ జారీ చేసిన జీవోపై ఈ తరహా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు సమర్థంగా సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి.

జగిత్యాల : నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గా ఎస్పి మాట్లాడుతూ.... పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. ాఅ/ాు కేస్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.

లేఖర్‌వాడిలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

ఆరు నెలల్లో భవన నిర్మాణా లు పూర్తి చేస్తాం --

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్

రైతుల పొలాలకు రహదారు ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి



ఫసల్ బీమా అమలు కోసం అక్టోబర్ 23 నుంచి పాద యాత్ర

ఆదిలాబాద్ నుంచి హైదరా బాద్ వరకు పాదయాత్ర

ఆదిలాబాద్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వ నిధులను వినియోగించుకుంటూ, గ్రా మాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేం దుకు కృషి చేస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. ఇం దులో భాగంగా సోమవారం లేఖర్‌వాడి గ్రామ పంచా యతీలో నూతన గ్రామ పం చాయతీ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వ హించారు. కేంద్ర ప్రభుత్వ ని ధులతో చేపడుతున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను రాబోయే ఆరు నె లల్లో పూర్తి చేయడమే ల క్ష్యంగా పెట్టుకున్నామని పా యల్ శంకర్ తెలిపారు. రూ.10 లక్షల వ్యయంతో వీఓ భవన నిర్మాణం చేపడు తున్నామని, కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృ ద్ధి పనులను ముందుకు తీ సుకెళ్తున్నామని అన్నారు. రైతులు తమ పొలాలకు సు లభంగా వెళ్లేందుకు, పండిం చిన పంటలను రవాణా చే సుకునేందుకు వీలుగా ఫీల్డ్ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి పెడతానని పాయల్ శంకర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదు పాయాలు మెరుగుపడితే రైతులకు ఎంతో ప్రయోజ నం కలుగుతుందని పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వ నిధు లను సద్వినియోగం చేసు కుంటూ గ్రామాల అభివృ ద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజనను అమలు చేసి రైతులకు పంటల బీ మా రక్షణ కల్పించాలనే డి మాండ్ తో అక్టోబర్ 23 నుంచి ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు పాద యాత్ర చేపడుతున్నట్లు పా యల్ శంకర్ ప్రకటించారు. పంట నష్టాల కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు ఆర్థిక భరోసా క ల్పించేందుకు పంటల బీ మా ఎంతో అవసరమని ఆ యన అన్నారు. తెలంగాణ లో ఫసల్ బీమా అమలు చేయడం ద్వారా రైతులకు రక్షణ కల్పించాలని ప్రభు త్వాన్ని కోరనున్నట్లు తెలిపా రు.రైతులు బాగుండాలి, రై తు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి, వ్యవసా యం లాభసాటిగా మారాలి అనేదే తన లక్ష్యమని పా యల్ శంకర్ అన్నారు. రై తుల సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో నా యకులు సర్పంచ్ ప్రభాకర్, బింగి వెంకన్న, అశోక్ రెడ్డి, ముకుంద్, కరుణాకర్ రెడ్డి, రాందాస్, సంజు తదితరు లు పాల్గొన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల వేడి.. తెరపైకి మాదిగలు!



హైదరాబాద్ : తెలంగాణలో ప్రస్తుతం గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ అంశం చర్చనీయాంశంగా మారింది. నవంబర్‌లో మూడు నామినేటెడ్ ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానుండటంతో, అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి శాసనమండలిలో తమ వర్గానికి తగిన ప్రాతినిధ్యం దక్కలేదంటూ మాదిగ సామాజిక వర్గం నుంచి వస్తున్న డిమాండ్లు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.నవంబర్‌లో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. వీటిని భర్తీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. వివిధ సమాజిక సమీకరణాలను బేరీజు వేస్తోంది. ఇటీవల గ్రాడ్యుయేట్ ఎన్నికలకోసం ఇద్దరినీ రెడ్డి సమాజిక వర్గానికి చెందిన నేతలనే కాంగ్రెస్ హైకమాండ్ ఎంపిక చేసింది. దీంతో గవర్నర్ కోటా స్థానాలను వెనుకబడిన వర్గాలకు ఇవ్వాలనే డిమాండ్ ఊపందుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పద్మశాలీ వర్గానికి చెందిన ఒకరికి ఎమ్మెల్సీ స్థానంలో ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మూడు స్థానాలలో కనీసం రెండు స్థానాలను బీసీ వర్గాలకే కేటాయించే అవకాశాలున్నట్లు స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో మాదిగ వర్గ నాయకులు తమకు అవకాశం కల్పించాలంటూ ఒత్తిడి పెంచారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు శాసనమండలిలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లభించలేదన్నది ఆ వర్గ నేతల ప్రధాన వాదన. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ కోటా కింద ఎమ్మెల్సీలుగా అవకాశం పొందిన ఎం.ఎస్. ప్రభాకర్, గొరెటి వెంకన్న ఇద్దరూ కూడా మాల సామాజిక వర్గానికి చెందినవారేనని వారు గుర్తు చేస్తున్నారు. అంతేకాకుండా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అద్దంకి దయాకర్ వంటి ప్రముఖులకు మండలిలో అవకాశం కల్పించినప్పటికీ, ఆ స్థానం కూడా మాల వర్గానికే దక్కిందని మాదిగ సంఘాలు వివరిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో డి. రాజేశ్వర్ రావుకు అవకాశం దక్కినా, ఆయన ఆ తర్వాత పూర్తిగా క్రిస్టియన్ మైనారిటీ వర్గంలోకి మారారని, అలాగే కేసీఆర్ హయాంలో కడియం శ్రీహరి బైండ్ల కులానికి చెందినవారని కమ్యూనిటీ ప్రతినిధులు పేర్కొంటున్నారు.తమ దీర్ఘకాలిక డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని, ఈసారైనా కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పాటించాలని మాదిగ నేతలు బలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ అభ్యర్థిత్వాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రేసులో మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ. సంపత్ కుమార్, దొమ్మాట సాంమయ్య, ఇందిరా సింగపురం, దేవాని సతీశ్ మాదిగ తదితరులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రత్యేకించి, ఎంఆర్పీఎస్ ఉద్యమంతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉండి, కాంగ్రెస్‌లో సీనియర్ లీడర్‌గా సేవలందిస్తున్న దేవాని సతీశ్ మాదిగ తదితరులు తమకు అవకాశం ఇవ్వాలని గట్టిగా కోరుతున్నారు.మొత్తానికి, రాబోయే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలు కేవలం పదవుల భర్తీగానే కాకుండా, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సామాజిక న్యాయాన్ని నిరూపించుకునే అగ్నిపరీక్షగా మారాయి. మరి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ నాయకత్వం మాదిగల ఆకాంక్షలను ఏ విధంగా నెరవేరుస్తారనేది వేచి చూడాలి.

ఆర్టీసీ ఎన్నికల్లో ఓటమి.. కాంగ్రెస్ సీరియస్!



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) గుర్తింపు సంఘం ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అక్టోబర్ 9న ముగిసిన ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు తెలిపిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూ) ఓటమి పాలైనట్లు సమాచారం. దీంతో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ముఖ్యంగా ఏఐటీయూసీ మద్దతుతో బరిలోకి దిగిన ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) విజయం సాధించడం, అధికార పార్టీకి మింగుడుపడడం లేదు. ఈ పరిణామంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ప్రజాప్రతినిధుల ఉదాసీనత వల్లే ఆర్టీసీ ఎన్నికల్లో ఓడిపోయినట్లు కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కార్మికులను తమ వైపు తిప్పుకోవడానికి, అధికారంలో ఉన్నామనే ధీమాతో టీడబ్ల్యూయూని గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ యూనియన్ గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ అధిష్టానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో పార్టీ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోలేదని, ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల వేళ కార్మికులను మమేకం చేయడంలో, స్థానిక సమస్యలపై స్పందించడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్టీ అధికారంలో ఉండి కూడా కార్మిక సంఘం ఎన్నికల్లో ఓడిపోవడం పట్ల ఆయన నేతల తీరును తప్పుబట్టారు.అక్టోబర్ 17న అధికారికంగా వెలువడనున్న ఈ ఎన్నికల తుది ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి రాబోయే కాలంలో ఎదురుకాబోయే సవాళ్లకు అద్దం పడుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో ఆర్టీసీ కార్మిక యూనియన్ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగలడం పార్టీ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది. కార్మిక రంగంలో పట్టుకోల్పోవడం భవిష్యత్తు రాజకీయాలపై ప్రభావం చూపుతుందనే ఆందోళన పార్టీ అధిష్టానంలో వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం కొరవడుతోందనడానికి ఈ ఘటనే నిదర్శనమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలు కేవలం పదవులకే పరిమితమై పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పార్టీ గట్టి సంకేతాలు పంపుతోంది.ఈ పరిణామాల నేపథ్యంలో పార్టీ అధిష్టానం అంతర్గత ప్రక్షాళనకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో పార్టీ ఆదేశాలను బేఖాతరు చేసిన వారిపై, బాధ్యతారహితంగా వ్యవహరించిన ఎమ్మెల్యేలపై జిల్లాల వారీగా నివేదికలు తెప్పించుకుని చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. ఏది ఏమైనప్పటికీ, ఆర్టీసీ ఎన్నికల వేడి తెలంగాణ కాంగ్రెస్‌లో వర్గపోరును, నాయకుల పనితీరులోని లోపాలను బట్టబయలు చేసిందనే చెప్పాలి.

కాంగ్రెస్ ప్రభుత్వానికి వార్నింగ్ బెల్స్!?

తెలంగాణలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాల ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఊహించినదానికి భిన్నంగా ఈ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టబలపరిచిన యూనియన్లకు ఈ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపించే ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో అధికార పార్టీ ఓటమి చవిచూడడం పట్ల పార్టీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఇవి వార్నింగ్ బెల్స్ లాంటివని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా వ్యతిరేకతకు ఇవి అద్దం పడుతున్నాయని, అప్రమత్తం కాకపోతే కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తప్పవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.అక్టోబర్ 9న ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు జరిగాయి. వీటిని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తాము మద్దతు ఇచ్చిన తెలంగాణ వర్కర్స్ యూనియన్ , స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వర్కర్స్ యూనియన్ కూటమి విజయం సాధించాలని భావించింది. అయితే? సీపీఐ బలపరిచిన ఎంప్లాయీస్ యూనియన్ , తెలంగాణ మజ్దూర్ యూనియన్ నేషనల్ మజ్దూర్ యూనియన్ కూటమి ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. రాష్ట్ర స్థాయిలో క్లాస్-3 విభాగంలో సీపీఐ అనుబంధ యూనియన్ అయిన ఎంప్లాయీస్ యూనియన్ 18,250 ఓట్లను సాధించగా, కేవలం 13,670 ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో ఎంప్లాయీస్ యూనియన్ సుమారు 4,580 ఓట్ల భారీ ఆధిక్యాన్ని నమోదు చేసింది. అలాగే ప్రాంతీయ స్థాయిలో క్లాస్-6 విభాగంలో 13,907 ఓట్లను సాధించింది.ఈ ఎన్నికల ఫలితాలు కేవలం యూనియన్లకే పరిమితం కాలేదు.. రాజకీయంగా ఇది అధికార పార్టీకి పెద్ద హెచ్చరికగా మారింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ మద్దతు కూటమి కేవలం 3 యూనిట్లను మాత్రమే గెలవడం పార్టీ నేతలను విస్మయానికి గురిచేసింది. పలు జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొనకపోవడం, కొందరు నేతలు ప్రత్యర్థి యూనియన్లకు మద్దతు ఇవ్వడం వంటి ఆరోపణలు పార్టీలో అంతర్గత విభేదాలను బయటపెడుతున్నాయి. అక్టోబర్ 14, 15 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరగనుండగా, అక్టోబర్ 17న అధికారిక తుది ఫలితాలు వెలువడనున్నాయి. అయితే మొత్తం 900 లోపే ఉన్న పోస్టల్ బ్యాలెట్లు ఇప్పటికే ఉన్న 4,580 ఓట్ల భారీ ఆధిక్యాన్ని మార్చలేవని స్పష్టమవుతోంది.ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను పునరాలోచనలో పడేశాయి. అనుబంధ సంఘాలతో సమన్వయం, ఆర్టీసీ ఉద్యోగులతో నిరంతర సంప్రదింపులపై పార్టీ నాయకత్వం ఇప్పుడు ప్రత్యేక దృష్టి సారించింది. క్షేత్రస్థాయిలో పార్టీ పట్టు సడలుతుందనే సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో, రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ తన యంత్రాంగాన్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బీఆర్ఎస్‌కు "భూమి" భారం



హైదరాబాద్ : తెలంగాణలో బీఆర్ఎస్ ఒకింత ఇబ్బంది కరమైన పరిస్థితులను ఎదుర్కొంటుంది. అధికారంలో ఉన్న సమయంలో భూముల కొనుగోళ్లు ఇప్పుడు కాంగ్రెస్ చర్చ పెట్టడంతో ఒకింత ఆత్మరక్షణలో పడినట్లయింది. కేసీఆర్ నుంచి ఆయన కుటుంబ సభ్యులపై భూ ఆక్రమణల ఆరోపణలను కాంగ్రెస్ చేయడంతో దీనిని అధిగమించేందుకు ఎదురుదాడికి దిగుతున్నప్పటికీ అనుకున్న ఫలితం లభించడం లేదు. రాజకీయంగా మరియు న్యాయపరంగా చూస్తే, బీఆర్ఎస్ పార్టీ భూముల వ్యవహారంలో తీవ్రమైన ఆత్మరక్షణలో పడిందనే చర్చ గట్టిగా నడుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులు, పార్టీ కార్యాలయాల నిర్మాణాలు, మరియు కీలక నేతల వ్యక్తిగత భూములపై గట్టి నిఘా పెట్టడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పాలి.తెలంగాణలో భూములన్నీ... బీఆర్ఎస్ నేతలు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన భూ అక్రమాలు, 22-ం కేటాయింపులపై తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 2026లో ఒక నలుగురు సభ్యుల ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇది పార్టీ నేతలను ఇరకాటంలోకి నెట్టింది. జిల్లా కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములను అతి తక్కువ ధరలకు కేటాయించుకున్నారని, కొన్ని చోట్ల అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించారనే ఆరోపణలపై న్యాయపరమైన చర్యలు నడుస్తున్నాయి. ఇప్పటికే నల్గొండ వంటి ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా కట్టిన పార్టీ ఆఫీస్ భవనాలపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో భూములను తమ సొంతం చేసుకున్నారన్న అభిప్రాయం ప్రజల్లో బలపడేందుకు దోహదపడింది. రాజకీయాలు కేసీఆర్ కుటుంబానికి చెందిన గజ్వేల్ ఫామ్‌హౌస్ భూములు, అలాగే కేటీఆర్‌కు లింక్ ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జన్వాడ ఫామ్‌హౌస్ పరిసర భూములపై కాంగ్రెస్ ప్రతినిధుల బృందాలు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలనలు జరిపాయి. కేసీఆర్ కుటుంబానికి 9 జిల్లాల్లో దాదాపు 440 ఎకరాల భూములు ఉన్నాయని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆరోపించి విచారణకు ఆదేశించారు. ఈ ఆరోపణ లన్నింటినీ రాజకీయ కక్ష సాధింపు చర్యలుగా బీఆర్ఎస్ కొట్టిపారేస్తోంది. ప్రభుత్వ భూముల తాకట్టుపై కాంగ్రెస్‌ను నిలదీస్తూ, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ భూములపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని హరీశ్ రావు, కేటీఆర్ లాంటి అగ్రనేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. అయినప్పటికీ, అధికారికంగా ప్రభుత్వ విచారణలు, కోర్టుల నోటీసులు ఎదుర్కొంటుండటం వల్ల భూముల విషయంలో ప్రస్తుతానికి బీఆర్ఎస్ కొంత ప్రతికూల పరిస్థితుల్లోనే ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఐటీ ఉద్యోగులకు పాడ్ ట్యాక్సీ సదుపాయం..



హైదరాబాద్ : హైదరాబాద్‌లో ప్రయాణికుల రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా మార్చేందుకు తెలంగాణ సర్కార్ కీలక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. మెట్రో రైలు దిగిన ప్రయాణికులు స్టేషన్ నుంచి బయటకు రాకుండానే డ్రైవర్ అవసరం లేని 'పాడ్ ట్యాక్సీ'లోకి మారి నేరుగా తమ కార్యాలయాలకు చేరుకునేలా కొత్త రవాణా వ్యవస్థను ప్రతిపాదించింది.ఐటీ కారిడార్, నాలెడ్జ్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, సచివాలయం పరిసరాలను అనుసంధానిస్తూ మొత్తం 40.82 కిలోమీటర్ల మేర పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ (పీఆర్‌టీ) నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని అధికారులు ప్రణాళిక రూపొందించారు. దీనికి సంబంధించిన సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదికను హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ప్రాజెక్టు కోసం లీ అసోసియేట్స్ సంస్థ మూడు నెలల పాటు అధ్యయనం చేసింది. తొలుత 44.62 కిలోమీటర్లు, 56.88 కిలోమీటర్ల నెట్‌వర్క్ ప్రతిపాదనలను పరిశీలించి, వాటి ఆధారంగా 40.82 కిలోమీటర్ల హైబ్రిడ్ నెట్‌వర్క్‌ను అనుకూలంగా సూచించి నట్లు నివేదికలో పేర్కొన్నారు.ఇందులో కూకట్‌పల్లి రాయదుర్గం మార్గంలో 7.62 కిలోమీటర్లు, రాయదుర్గం నాలెడ్జ్ సిటీ మార్గంలో 12.83 కిలోమీటర్లు, రాయదుర్గం/హైటెక్ సిటీఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మార్గంలో 14.01 కిలోమీటర్లు, సచివాలయం ఎన్టీఆర్ మార్గ్ కారిడార్‌లో 6.36 కిలోమీటర్ల మేర నెట్‌వర్క్ ఉండనుంది. ఈ మార్గాల ద్వారా ఐటీ ఉద్యోగులు, కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులకు చివరి దశ రవాణా సదుపాయం కల్పించాలన్నది ప్రధాన లక్ష్యం.ఈ పాడ్ ట్యాక్సీ నెట్‌వర్క్‌ను దశలవారీగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. 2030 నాటికి 34.66 కిలోమీటర్లు, 2040 నాటికి 39.36 కిలోమీటర్లు, 2050 నాటికి పూర్తి నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రణాళిక. ఈ వ్యవస్థ ద్వారా రోజువారీ ప్రయాణికుల సంఖ్య 2030లో 5.42 లక్షలు, 2040లో 15.47 లక్షలు, 2050 నాటికి 20.31 లక్షలకు చేరవచ్చని నివేదిక అంచనా వేసింది.ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోలోని 69 కిలోమీటర్ల మార్గంలో రోజుకు సుమారు ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాడ్ ట్యాక్సీలు అందుబాటులోకి వస్తే మెట్రో స్టేషన్ల నుంచి కార్యాలయాలకు చేరుకునే ప్రయాణం మరింత సులభమయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రాజెక్టును ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశంలో ముంబైలోని బాంద్రా?కుర్లా కాంప్లెక్స్ ప్రాంతంలోనూ పాడ్ ట్యాక్సీ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు.హైదరాబాద్ ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం వ్యయం, ప్రయాణికుల టికెట్ ధరలు, నిర్మాణ పనుల ప్రారంభ తేదీ, పూర్తి చేసే గడువు ఇంకా వెల్లడికాలేదు. ఇవి ఖరారైన తర్వాతే ప్రాజెక్టు అమలు తీరుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రతిపాదిత నెట్‌వర్క్ కార్యరూపం దాల్చితే ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు మెట్రో నుంచి కార్యాలయాలకు చేరుకునే ప్రయాణికులకు ప్రత్యామ్నాయ రవాణా సదుపాయం అందుబాటులోకి రావచ్చు

కాకినాడ జీజీహెచ్‌లో వైద్యుల నిర్లక్ష్యం

ప్రసవం చేసారు..కడుపులో క్యానులా, దూది వుంచేసారు

కాకినాడ: కాకినాడ జీజీహెచ్ లో వైద్యుల నిర్లక్ష్యం ఒక బాలిత ప్రాణాలపైకి తెచ్చింది. బాలింత కడుపులో మెటల్ పరికరం, దూది ఉంచి కుట్లు వేసిన వైనం కలకలం రేపింది. గాడిమొగకు చెందిన అరదాడి లలిత, రెండవ కాన్పు కోసం గత నెల 23న జీజీహెచ్ గైనకాలజీ వార్డులో చేరింది. 26న లలితకు సహజ ప్రసవం జరిగింది. ప్రసవ సమయంలో వ్యర్థాలు బయటకు పోయేందుకు గర్భశయ ముఖ ద్వారం వద్ద ఎస్.ఆర్ కాన్యులా అనే స్టీల్ పరికరం, దూది అమర్చారు. ప్రసవం అనంతరం స్టీల్ పరికరం, దూది అలానే ఉంచి వైద్యులు గర్భశయ ముఖ ద్వారానికి కుట్లు వేసి ఆపరేషన్ చేసారు. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన తరువాత బాలిత 15 రోజుల పాటు మల మూత్రాలు నిలిచి తీవ్ర అనారోగ్యానికి గురైయింది. మళ్ళీ జీజీహెచ్కు తీసుకురావడంతో వైద్యులు గర్భశయ ముఖ ద్వారం నుండి స్టీల్ పరికరం, దూది తొలగించారు. ఘటనపై పిర్యాదు అందడంతో ఇద్దరు వైద్యులు సస్పెన్షన్ అయ్యారు. మరో ఇద్దరు పీజీ విద్యార్థులపై చర్యలకు డీఎంఈ ఆదేశాలు జారీ చేసారు..

రేవంత్ పాలమూరు బిడ్డ కాదు..పాలమూరు ద్రోహి

హైదరాబాద్ : రైతులు ఇబ్బందులు పడుతుంటే రేవంత్ రెడ్డి, మంత్రులు గోవా, ఢిల్లీ అని ట్రిప్పులు వేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎల్ నినో పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతారని, రైతు వేదికల వద్దకు రావాలని ఎమ్మెల్యేలకు, రైతులకు అధికారులు సర్యులర్ ఇచ్చారు. ఉదయం 9:52 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ క్యాన్సిల్ అని మెసేజ్ పెట్టారు. మళ్లీ 11:15 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ఉంది రండి అని చెప్పి, మళ్లీ కాసేపటికి 1:00 గంటలకు సీఎం రాడు, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి వస్తారని చెప్పారు. అంటే రాష్ట్ర రైతులు ఇబ్బందులు పడుతుంటే వీళ్లు చిన్న పిల్లల ఆటలు ఆడుతున్నారని ఆరోపించారు. ఆటు ఏపీలో లేని కరువు తెలంగాణలో ఎందుకు ఉందని అయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే ఈరోజు తెలంగాణలో కరువు పరిస్థితులు ఉన్నాయి. తెలంగాణ నుంచి కృష్ణా, గోదావరి నదులు పారుతుంటే రేవంత్ రెడ్డి నీటిని వదిలిపెడుతున్నాడు, చంద్రబాబు ఒడిసిపడుతున్నాడని అన్నారు. గురు దక్షిణ చెల్లిస్తున్నావా రేవంత్ రెడ్డి? 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న తన కుప్పం నియోజకవర్గానికి నీళ్లు తీసుకెళ్తున్నానని చంద్రబాబు నాయుడు చెప్తున్నాడు. పట్టిసీమ ద్వారా 500 టీఎంసీల నీళ్లు లిఫ్ట్ చేశానని చంద్రబాబు ట్వీట్ వేశాడు. రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ కాదు, పాలమూరు ద్రోహి అని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి లిక్కర్ మీద ధ్యాస ఉంది కానీ రైతుల మీద లేదు. సింగూరులో ఉన్న రెండు టీఎంసీల నీళ్లను తాగునీటి కోసం వాడకుండా, లిక్కర్ ఫ్యాక్టరీలకు సప్లై చేస్తున్నారు. రాబోయే రోజుల్లో మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో తాగునీటి కష్టాలు వస్తే ఎలా అని నిలదీసారు. హైదరాబాద్ నగరంలో కంపెనీలకు, ప్రజలకు 50% నీళ్లు మాత్రమే సప్లై చేస్తామని నోటీసులు ఇస్తున్నారు. కానీ బీర్లు తయారు చేయడానికి ఎలాంటి కొరత లేదు, పుష్కలంగా సప్లై చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్తున్నాడని అన్నారు.

పెండింగ్ దరఖాస్తులపై:

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సమీక్ష

కరీంనగర్ : ప్రజావాణి కార్యక్రమానికి 138 దరఖాస్తులు వచ్చాయి. పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శాఖల వారీగా సమీక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడిఓస సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తంగా 138 దరఖాస్తులు ప్రజల నుండి అందగా వాటి పరిష్కారానికి వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. ముఖ్యంగా పోలీస్, పంచాయతీ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్, ఎలక్ట్రిసిటీ, కార్పొరేషన్ శాఖల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ కార్యాలయాలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్ఓ స్వామి, ఆర్డీవో షర్మిల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంగంపల్లిలో కోటి రూపాయలతో ఆధునిక ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలు

భక్తిశ్రద్ధలతో హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యేదంపతులు.

వనపర్తి : వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో భక్తుల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా పాత ఆంజనేయస్వామి, శివాలయాల స్థానంలో రూ.కోటి వ్యయంతో ఆధునిక ఆలయాన్ని నిర్మించేందుకు ఎశ్రీజీ మేఘారెడ్డి, శారదరెడ్డి దంపతులు సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.గ్రామాల్లో ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షిస్తూ, భక్తులకు మెరుగైన ఆలయ సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న ఈ నిర్మాణ కార్యక్రమం మంగంపల్లి గ్రామ ప్రజలకు, భక్తులకు ప్రాధాన్యత సంతరించుకుంది.నూతన ఆలయ నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత విస్తరించనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను వారి కర్మానికి వదిలేసి ఢిల్లీకి యాత్రలా ?

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

వనపర్తి : ఎల్‌నినో మీద కీలక క్యాబినెట్ సమావేశం, రైతువేదికల్లో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ అని ప్రకటించి దానిని వాయిదా వేసి కాంగ్రెస్ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఢిల్లీకి వెళ్లడం వారి బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం.అబద్దాలతో అధికారంలోకి వచ్చి, అబద్దాలతో పాలన కొనసాగిస్తున్నారు.మొన్నటిదాకా ఆరుతడి పంటలు వేసుకొమ్మని ప్రచారం చేసి ఇప్పుడు అసలు రెండో పంట వేయనే వద్దంటూ సీఎం, మంత్రులు రైతులను హెచ్చరించడం దుర్మార్గం.సాగునీళ్లు మాత్రమే కాదు కనీసం తాగునీళ్లు కూడా దొరకవు, కరంటు కూడా ఇవ్వలేం అని ప్రకటించడం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, వ్యవసాయాన్ని, ప్రజల విషయంలో చేతులు ఎత్తేసిందని స్పష్టమవుతుందిసాగునీళ్లు ఎత్తిపోసుకునే అవకాశం ఉన్నా ఎత్తిపోతల మోటార్లను బందుపెట్టి ఈ ప్రభుత్వం రైతాంగం, వ్యవసాయం నడ్డి విరిచింది.రాష్ట్రంలో కరంటు రాక పంటలు ఎండి, లో ఓల్టేజీతో మోటార్లు కాలిపోయి రైతులు ఆవేదనతో రోడ్లెక్కుతుంటే, కాంగ్రెస్ నేతలు విమానాలు ఎక్కి ఢిల్లీకి పోతున్నారుజాతీయ పార్టీలను నమ్ముకుంటే అధోగతి అని కేసీఆర్ అనేకమార్లు చెప్పారు. వారికి తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కన్నా వ్యక్తిగత ప్రయోజనాలు, వారి పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, ఒక్క బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ముందు తెలంగాణ ప్రయోజనాలు, తర్వాతే ఇతర ప్రయోజనాలు అని స్పష్టంగా చెప్పారు.కేసీఆర్ పాలనలో పండగలా ఉన్న వ్యవసాయం, రాజులా బతికిన రైతు కాంగ్రెస్ పాలనలో తిరిగి వెనకటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

బనవాసి ఫారంలో ప్రభుత్వ హై స్కూల్, కాలేజీ, ప్రభూత్వ వసతిగృహం ఏర్పాటు చేయాలి

ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారం లో చుట్టుపక్క గ్రామాల విద్యార్థుల కోసం ప్రభుత్వ హైస్కూల్,కాలేజ్,విద్యార్థి సంక్షేమ వసతి గృహం నిర్మించాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జి నల్లారెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్,రాయలసీమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారంలో దాదాపు 3500 ప్రభుత్వ భూమి కలదు అందులో ప్రభుత్వం అనేకకార్యాలయాలు,పరిశ్రమలు ఏర్పాటు చేయనుంది అయితే ఫారం చుట్టు పక్కన 15గ్రామాలు కలవు ఆయా గ్రామాలలో హై స్కూల్స్ లేకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఎమ్మిగనూరుకు వెళ్లిరావాల్సిన పరిస్థితి ఉంది అయితే గ్రామాలకు సమయానికి బస్సులు లేక విద్యార్థులు మధ్య లోనే చదువుకు దూరమవుతున్నాం

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110